కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 17 అక్టోబర్ 2024

సంపుటి: 14, సంచిక: 196, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

సీఎం పదవి ముళ్ల కిరీటం

ఫరూక్ అబ్దుల్లా

కాశ్మీర్ సీఎంగా
ఒమర్ అబ్దుల్లా ప్రమాణం
కేబినేట్‌లో ఐదుగురు మంత్రులకు చోటు
ఓ మహిళా మంత్రికి
అవకాశం ఇచ్చిన సీఎం
ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని
డీజీపీకి సీఎం ఆదేశాలు

2

జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర

పదేళ్లుగా అభివృద్ధి
పనులను నిలిపివేసిన
బీజేపీ
కేజ్రీవాల్ సంచలన
ఆరోపణలు



2

ఐదేళ్లలో... 20 లక్షల ఉద్యోగాలు

- నాలెడ్జ్ ఎకానవిరీకి ఏపీ ఇన్నోవేషన్ హబ్‌గా మారాలి
- థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకు
- వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదం
- ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చాం
- పర్యాటక, ఐటీ, వర్చువల్ వర్కింగ్ పాలసీలు తీసుకువస్తాం
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

త్వరలో ఐదు జోన్లలో విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతి విజయవాడ లేదా గుంటూరు, అనంతపురంలో ఐదు ఇన్నోవేషన్ రతన్ టాటా హబ్‌లు

అమరావతి అక్టోబర్ 16 (నిఘా న్యూస్) వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం విరీడియాతో మాట్లాడారు. ఒకేసారి ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చాం. పర్యాటక, ఐటీ, వర్చువల్ వర్కింగ్ పాలసీలు తీసుకువస్తాం. 'వన్ ఫ్యామిలీ%-% వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదంతో వెళ్తున్నాం. ఉద్యోగం చేయడం కాదు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయి. యువత భవిష్యత్తులో పెనుమార్పులు తెస్తాయని సీఎం వివరించారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం. ఐదు జోన్లలో (విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ లేదా గుంటూరు, అనంతపురం) ఐదు ఇన్నోవేషన్ రతన్ టాటా హబ్‌లు వస్తాయి. ఆధునిక టెక్నాలజీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం. కొత్త పాలసీలతో ఏపీలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. నాలెడ్జ్ ఎకానవిరీకి ఏపీ ఇన్నోవేషన్ హబ్‌గా మారాలి. కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వొచ్చని చెప్పింది ఎన్టీఆర్. అది చేసి చూపించింది తెలుగుదేశం పార్టీ. నదుల అనుసంధానంతోనే ఏపీ అభివృద్ధి. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునర్ నిర్మించాల్సి ఉంది. భారీగా విదేశీ పెట్టుబడులు తీసుకురావాల్సి ఉంది. ఆదాయం పెంచి ప్రజలకు పంచాలన్నదే మా నినాదం. ఆక్వా కల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారవుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం. ఫుడ్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ మారుతుంది. దేశంలో తొలిసారిగా పరిశ్రమల డీకార్బనైజేషన్‌ను ప్రోత్సహిస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

80,500 కోట్లు అప్పు... దేనికి ఖర్చు చేశారు?

ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు అంటే క్షమించరాని నేరం

ముఖ్యమంత్రి రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్

హైదరాబాద్ అక్టోబర్ 16(నిఘా న్యూస్) రేవంత్ రెడ్డి గద్దె నెక్కిన రోజు నుంచి పది నెలల్లో రూ.80,500 కోట్ల అప్పు తెచ్చారని, రికార్డు స్థాయిలో అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. అప్పు చేయడమే తప్పు అన్నోళ్లను ఇప్పుడు దేనితో కొట్టాలని ప్రశ్నించారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని ఎన్నికల హామీలు నెరవేర్చలేదని.. అలాంటప్పుడు అప్పు తెచ్చిన రూ.80 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకు ఆ మొత్తం ధారాదత్తం చేశారా, కమీషన్లకు కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ప్రాజెక్టులు నిర్మించామని, ప్రతి పైసా మౌలిక

..మిగతా 2లో

ఏపీలో కొత్త లిక్కర్ షాపులు ప్రారంభం

అందుబాటులోకి పలు బ్రాండ్ల మందులు

హర్షం వ్యక్తపరిచిన మందుబాబులు

2

లుకౌట్ నోటీసులపై సజ్జల స్పందన

తప్పుడు కేసులకు భయపడేది లేదు.. పైత్యంతో నాపై వార్తలు రాయిస్తున్నారు

అమరావతి అక్టోబర్ 16 (నిఘా న్యూస్) విదేశాల నుంచి వస్తుంటే ఏపీ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు ఇచ్చారని అసత్య ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసి నేను తప్పించుకునే ప్రయత్నం చేశారని పైత్యంతో వార్తలు రాస్తున్నారని సజ్జల ఆరోపించారు. కుటుంబంతో ఈ నెల 7న ఢిల్లి నుంచి వెళ్ళాను. తిరిగి 14న ఢిల్లి

..మిగతా 2లో

తొమ్మిది మంది వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తొలగింపు

న్యూఢిల్లీ అక్టోబర్ 16(నిఘా న్యూస్) హైరిస్క్ జాబితాలో ఉన్న 9 మంది వీఐపీలకు నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ) కమాండోలను విత్ డ్రా చేసుకుని వారి స్థానంలో సీఆర్‌పీఎఫ్ కమాండోలకు బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు బుధవారం తెలిపాయి. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందితో కూడిన తాజా బెటాలియన్‌ను కూడా మంజూరు చేసింది. ఇటీవల పార్లమెంట్ సెక్యూరిటీ విధుల నుంచి ఉపసంహరించుకోబడిన సీఆర్‌పీఎఫ్-వీఐపీ సెక్యూరిటీ వింగ్‌ని ప్రముఖుల భద్రత కోసం వినియోగించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్ఎస్‌జీ 'బ్లాక్ క్యాట్' కమాండోల భద్రతలో 9 మంది వీఐపీలు ఉన్నారు. వీరందరికి కూడా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)తో భద్రత కల్పిస్తారు. ఈ తరహా "జెడ్ ప్లస్" కేటగిరీలో ఉన్నవారిలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బీఎస్పీ అధినేత్రి మాయవతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీరియర్ బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ, కేంద్ర షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్ ఉన్నారు. జమ్మ కాశ్మీర్ మాజీ సీఎం గులాం నబీ ఆజాద్, ఎన్సీ నేత ఫరూఖ్ అబ్దుల్లా వంటి ప్రముఖులు కూడా ఈ సెక్యూరిటీ కవర్‌లో ఉన్నారు. ఆరు వీఐపీ సెక్యూరిటీ బెటాలియన్లు కలిగిన సీఆర్‌పీఎఫ్, దీని కోసం ఏడో బెటాలియన్‌ని స్వీకరించాలని కోరింది. తాజా బెటాలియన్ కొన్ని నెలల క్రితం పార్లమెంట్ రక్షణగా ఉండేది. గతేడాది పార్లమెంట్‌లో సెక్యూరిటీ ఉల్లంఘటన తర్వాత, సీఆర్‌పీఎఫ్‌ని తీసేసి పార్లమెంట్ రక్షణని సీఐఎస్ఎఫ్‌కి

..మిగతా 2లో

జస్టిన్ ట్రూడో కారణంగా... భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలు

తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉంది

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ అక్టోబర్ 16(నిఘా న్యూస్) కెనడా-భారత్ మధ్య ఇటీవలి పరిణామాల తర్వాత, రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు త్వరలో ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు, కెనడా నుంచి ప్రస్తుతం సంబంధాలు ఏ దిశలోన్నైనా ముందుకు సాగవచ్చనే సంకేతాలు అందాయి. కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో తండ్రి పిరె ఇలియట్ ట్రూడో కూడా

..మిగతా 2లో

శివంపేట ప్రమాదంలో ఏడుగురు మృతి

తూప్రాన్ అక్టోబర్ 16 (నిఘా న్యూస్) శివ్వంపేట్ మండలంలోని శంకర్ తండా, సీతారాం తండా, తాళ్లపల్లి తాండకు చెందిన ఎనిమిది మంది స్వంత కారులో తూప్రాన్ మండలం వెంకటాయపల్లి తండాలో జరిగిన బంధువుల శుభ కార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉసిరికపల్లి చెక్కరి ఫ్యాక్టరి సమీపంలో గల వాగు బ్రిడ్జి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా వచ్చి అదుపుతప్పి వాగులోని తుమ్మ చెట్టుకు బలంగా ఢీకొని వాగులోని పడిపోయింది. విషయం తెలుసుకున్న సమీప ఎస్ఐ మహిపాల్ రెడ్డి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని స్థానికులు, జేసీబీ సహాయంతో వాగులోని కారును బయటకు తీశారు. రోడ్డు ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కావడంతో అందులో శవాలను తీసేందుకు తీవ్రంగా శ్రమించి, ఎట్టకేలకు శవాలను బయటకు తీశారు. మృతులంతా గిరిజనులే కావడంతో సమీప తండాల ప్రజలు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. మృతులు మండలంలోని తాళ్లపల్లి తాండకు చెందిన ధనవత్ శివరాం (55), ధనవత్ దుర్గమ్మ (45), జెగ్య తాండకు చెందిన మాలోత్ అనిత (30), మాలోత్ బిందు (14), మాలోత్ శ్రావణి (12), భీమ్లాతండాకు చెందిన గుగులోత్ శాంతి (45), గుగులోత్ మమత (16) లు ఉన్నారు. భీమ్లా తాండకు చెందిన నామ్ సింగ్ మద్యం మత్తులో కారును నడుపుతూ ప్రమాదానికి కారణమయ్యడని స్థానికులు తెలిపారు. ఘటన స్థలాన్ని తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి సందర్శించి, పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే

హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

ఏపీ ఐఏఎస్ లను రిలీవ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ అక్టోబర్ 16 (నిఘా న్యూస్) అనుకున్నదే అయ్యింది. తెలంగాణలోనే పనిచేస్తామంటూ పట్టుబట్టిన ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఊహించని సూచనలు అందజేసింది. వెంటనే కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లు క్యాట్ ఆదేశాలపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్రపాలి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, వాణీప్రసాద్‌ల లంచ్ మోషన్ పిటిషన్‌ను అనుమతించిన కోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ ప్రారంభించింది. దాదాపు 2 గంటల విచారణ తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా సదరు అధికారులు తమకు కేంద్రం (డిఓపీటీ) డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాల ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే రిపోర్ట్ చేయాలని సూచనలు ఇచ్చింది. మీ అభ్యర్థనపై కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ అనుకూలమైన తీర్పు ఇవ్వకపోతే కోర్టుకు రావటం సరికాదని తెలిపింది. ఒకవేళ మీ పిటీషన్ డిస్మిస్ చేస్తే మళ్లీ కోర్టుకే వస్తారని, పని చేసేందుకు ఎక్కడ

..మిగతా 2లో

త్వరలో ఇంటింటికి ఫైబర్ నెట్

టెక్నాలజీ రంగంలో స్టెరిల్కెట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు

వందలాది మంది యువత శిక్షణకు అవకాశం

మోబైల్ కాంగ్రెస్‌కు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 (నిఘా న్యూస్) స్టెరిల్కెట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు కుదుర్చుకుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీని వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు టెలికాం రంగంలో ఉపాధి లభిస్తుందని చెప్పారు. న్యూఢిల్లీ లోని భారత్ మండపంలో ఆసియాలోనే బిగ్గెస్ట్ టెక్ ఇవెంట్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ -2024 సదస్సును మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సదస్సుకు 10 మంది ప్రతినిధుల బృందంతో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ఈ సదస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్‌నర్‌గా తెలంగాణ రాష్ట్రం వ్యవహరిస్తుంది. ఈ సదస్సుకు హాజరైన ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, ప్రత్యేకంగా

..మిగతా 2లో

ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న... దేశాలతో దోస్తానా ఉండదు

పాక్‌కు
చురకలు వేసిన
విదేశాంగ
మంత్రి
జయశంకర్

2

సీఎం పదవి ముళ్ల కిరీటం

శ్రీనగర్ అక్టోబర్ 16(నిఘా న్యూస్) జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఒమర్ ప్రమాణస్వీకారం చేశారు. ఐదుగురిని తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. వీరిలో నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి నలుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. ఎన్‌సీతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో చేరడం లేదని, బయట నుంచి మద్దతిస్తామని తెలిపింది. శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేసిన కొద్ది సేపటికే పోలీసులకు తొలి ఆదేశాలిచ్చారు. వీఐపీల పర్యటన సమయంలో రోడ్లపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, లాఠీలు చూపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయరాదని ఆదేశించారు. సీఎంగా తన రాకపోకల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ డీజీపీతో ఫోనులో మాట్లాడాను. వీఐపీల రాకపోకల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకరాదని చెప్పాను. లాఠీలు ర%ఘ%ళిపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయవద్దని ఆదేశాలిచ్చాను. మన ప్రవర్తన పీపిల్స్%-%ఫ్రెండ్లీగా ఉండాలని నా మంత్రివర్గ సహచరులకు కూడా సూచించాను. ప్రజాసేవ కోసమే పదవుల్లో ఉన్నాం, వారికి అసౌకర్యం కలిగించడానికి కాదని చెప్పాను అని ఒమర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ సకీనా. దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ,ఈ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకొని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకొని జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటక శాఖ, విద్యాశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషేరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరీ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ ప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడిరచారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిధ్యం వహించేవారు లేరని జమ్మూ ప్రజలు బాధపడాల్సిన పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారని సీఎం అన్నారు. అయితే, ఈ కార్యక్రమం అనంతరం ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా విరీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిదని, ప్రజల ఆశలను నెరవేర్చడంలో దేవుడు తన తనయుడికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ముందు ఎన్నో సవాళు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని నేను నమ్ముతున్నాను అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రాష్ట్ర హోదా పునరుద్ధరణ అని ఒమర్ అబ్దుల్లా కుమారుడు జహీర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

కేటాయించిన రాష్ట్రాల్లో
రిపోర్ట్ చేయాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లి పని చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీటిపై విచారణ తర్వాత చేస్తామని తేగేసి చెప్పేసింది. ఫలితంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపులపై డీఓపీటీ ఆదేశాలకు అనుగుణంగా అలాటెడ్ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొంది.రొనాల్డ్‌రోస్, శివశంకర్, హరికిరణ్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ డీఓపీటీ ఉత్తర్వులపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.తాము ఉన్న క్యాడర్ లోనే పనిచేస్తామని, బదిలీలు లేకుండా కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్, డీఓపీటీ ఉత్తర్వులను నిలిపేసేందుకు నిరాకరించింది. దీంతో బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసి అత్యవసరంగా విచారించాలని కోరారు. ఫలితంగా తీర్పును రిజర్వు చేస్తూ న్యాయస్థానం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. మరోవైపు కేటాయించిన రాష్ట్రాల్లో చేరేందుకు డీఓపీటీ గడువు నేటితో తీరనుంది.జస్టిస్ అభినంద్ కుమర్ శావిలి బెంచ్ పిటీషన్లను విచారించింది. కేంద్రం తరపున న్యాయవాది వాదిస్తూ ఏ అధికారి ఎక్కడ పని చేయాలో చెప్పే అధికారం కోర్టుకు లేదన్నారు. సివిల్ సర్వీస్ అధికారులు పూర్తిగా కేంద్రం అధీనంలో పనిచేస్తారని, ఈ మేరకు కేంద్రంలోని సీనియర్ అధికారులే వీరి పోస్టింగ్లులపై నిర్ణయాలు తీసుకుంటారన్నారు. విచారణ సమయంలో హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారులు ప్రజా సేవ కోసమే ఉన్నారని, ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే పనిచేయాలని సూచించింది.

జస్టిన్ ట్రూడో కారణంగా భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలు

మొదటి పేజీ తరువాయి...

గతంలో కెనడా ప్రధానిగా ఖలిస్థాన్ ఉగ్రవాదులకు ఊతమిచ్చారు. 300కుపైగా భారతీయ ప్రయాణికులతో కూడిన కనిష్క్ విమానాన్ని పేల్చటానికి ఉగ్రవాదులకు పరోక్షంగా దోహదం చేశారు. భారత్‌తో ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శించారు. ఇప్పుడు ట్రూడో కూడా అదే బాటలో నడుస్తున్నారు. భారత్‌పై ఆర్థిక ఆంక్షలకు సంబంధించి కెనడా విదేశాంగ మంత్రి మిలోనీ జోలీ మాట్లాడుతూ అంతా టేబుల్‌పైనే ఉందని.. అంటే కెనడా తన వైఖరిని భారత్ ముందు తెరిచి పెట్టిందని అన్నారు. మరోవైపు విదేశీ వ్యవహారాల నిపుణుడు రాజీవ్ డోగ్రా స్పందిస్తూ "కెనడాతో మా వాణిజ్య సంబంధాలు చాలా పెద్ద భూభాగంలో లేవని, కెనడా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, కెనడా ఎగుమతిదారులకు భారతదేశం కంటే ఎక్కువ నష్టం కలిగిస్తుందని సమాధానమిచ్చారు. ట్రూడో ప్రభుత్వం భారత్‌పై ఎలాంటి ఆర్థిక ఆంక్షలు విధించాలని ప్రయత్నిస్తే, దాని పరిధి జీ7కి చేరుతుందని విదేశీ వ్యవహారాల నిపుణుడు ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ చెబుతున్నప్పటికీ, ప్రధాని మోడీని ఈ బృందంలో చేర్చిన విధానం వల్ల అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. సమ్మిట్‌లతో పాటు ఆహ్వానించడం వల్ల కెనడాకు ఏ భాగస్వామ్య దేశం మద్దతు ఉన్నట్లు అనిపించడం లేదు. ఆంక్షలు విధిస్తే అది కెనడా-భారత్ వాణిజ్య సంబంధాలకే పరిమితం అవుతుందని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. తదుపరి వ్యూహంలో భాగంగా కెనడా అక్కడ విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్యను తగ్గించుకోవచ్చని, అయితే ఇప్పటికే సగానికి సగం తగ్గి ఇతర గమ్యస్థానాల వైపు వెళ్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దౌత్య అధికారుల సంఖ్యను తగ్గించినందున, కెనడాకు పరిమిత సంఖ్యలో వీసాలు జారీ చేయబడతాయనే భయం ఉంది. దీని వల్ల కెనడాలో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థుల విషయంలో భారత్‌కు నష్టం వాటిల్లవచ్చు. కెనడా మంగళవారం వియన్నా సమావేశాన్ని ప్రస్తావించింది. అటువంటి పరిస్థితిలో అంతర్జాతీయ స్థాయిలో సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించవచ్చా అనేది ప్రశ్న. దీనికి సంబంధించి రాజీవ్ డోగ్రా మాట్లాడుతూ కెనడా స్వయంగా వియన్నా కన్వెన్షన్ నిబంధనలన్నింటినీ పక్కన పెట్టిందని చెప్పారు. అటువంటి పరిస్థితిలో ఈ విషయాన్ని ఏ ప్రాతిపదికన లేవనెత్తవచ్చు అదే సమయంలో కెనడా ఇప్పటి వరకు ఎలాంటి బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శిస్తోందని, కెనడా కూడా అలాంటి విషయాలను ఆ స్థాయిలో లేవనెత్తే ఆలోచనలో ఉన్నట్లు కనిపించడం లేదని ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ అంటున్నారు. కెనడా ప్రభుత్వం ఈ విషయాన్ని ఫైవ్ ఐస్, జీ-7కి తీసుకువెళుతుందని తెలిపింది. ఈ దిశగా సోమవారం బ్రిటన్ ప్రధానితో కూడా పీఎం ట్రూడో చర్చించారు. గత ఏడాది కూడా ట్రూడో ఇదే వ్యూహంతో పనిచేసినప్పటికీ ప్రయోజనం లేదని నిపుణులు విశ్వసిస్తున్నప్పటికీ.. వచ్చే ఏడాది కెనడాలో జి-సెవెన్ సమ్మిట్ జరగనుందని, అక్కడికి ప్రత్యేక ఆహ్వానితుడిగా వెళ్లాలని భారత్ నిర్ణయించుకుంటే కెనడా ప్రతిష్టకు మేలు జరుగుతుందని స్వరణ్ సింగ్ అన్నారు. ఒక సమూహంగా బ్రిక్స్ ప్రతిష్ట నిరంతరం పెరుగుతోందని, అటువంటి పరిస్థితిలో, సవాళ్లతో చుట్టుముట్టబడిన జీ-7 భారతదేశం వంటి ఆర్థిక శక్తిని అసంతృప్తికి గురి చేయకూడదని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు కెనడా నుంచి అసంబద్ధ ప్రకటనలు వెలువడ్డాయని ప్రత్యేకించి స్వయంగా ప్రధాని నుంచి లాజిక్ లేని ఆరోపణలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కానీ భారత్ మాత్రం నిదానంగా నిశ్శబ్ద యుద్ధం చేస్తోంది. భారత్ గత ఏడాది 41 మంది కెనడా దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లాలని కోరగా, ఇప్పుడు ఆరుగురిని బహిష్కరించింది. అటువంటి పరిస్థితిలో భారతదేశం విధానం చర్యకు ప్రతి చర్య అనే చందంగా సాగుతోంది. కెనడా దూకుడు భాషపై భారత్ మర్యాదపూర్వకంగా స్పందించింది. ఇలాంటి పరిస్థితుల్లో కెనడాకు అంతర్జాతీయ సమాజం మద్దతుగా నిలిచే పరిస్థితి కనిపించడం లేదు. గతసారి కూడా ఈ విషయంలో అమెరికా కెనడాతో కొంతమేరకు చర్చలు జరపగా, ఇతర దేశాలు ఓటు బ్యాంకు రాజకీయాలపై ఏమీ మాట్లాడకుండా దూరంగా ఉన్నాయి.

ఏపీలో కొత్త లిక్కర్ షాపులు ప్రారంభం

అందుబాటులోకి పలు బ్రాండ్ల మందులు
హర్షం వ్యక్తపరిచిన మందుబాబులు

అమరావతి అక్టోబర్ 16(నిఘా న్యూస్) ఏపీలో మందుబాబులు ఎన్నాళ్లనుంచో కొనసాగుతున్న ఎదురుచూపులకు తెరపడిరది. నూతన మద్యం పాలసీ అమలులోకి రావటంతో కొన్ని ఉద్రిక్త పరిస్థితుల తర్వాత కొత్తగా ప్రైవేటు వ్యక్తులు వేలంలో దక్కించుకున్న లిక్కర్ షాపులు మందుబాబులకు నేటి నుంచి అందుబాటులోకి వచ్చాయి. దీంతో షాపుల యజమానులు వారానికి సరిపడా స్టాక్ ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. ప్రస్తుతం కొత్త లిక్కర్ షాపులు ఏపీ వ్యాప్తంగా పెట్టిన ఆర్డర్ల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎక్కువ రేటుకు అన్ బ్రాండెడ్ లిక్కర్ తాగిన మందుబాబులు ప్రస్తుతం అన్ని బ్రాండ్ల మందు అందుబాటులోకి రావటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే మరో పక్క చంద్రబాబు సర్కార్ సైతం కొత్త మద్యం పాలసీ ద్వారా ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగంలో లిక్కర్ షాపుల లైసెన్సులు, అమ్మకాల రూపంలో రూ.20 వేల కోట్లు ఆదాయంగా పొందనుందని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 3396 షాపుల వేలం కోసం దరఖాస్తుల రుసుము రూపంలో రూ.1,800 కోట్లను వసూలు చేసిందని వెల్లడ్కెంది. గత ఏడాది లిక్కర్ అమ్మకాలతో రూ.30 వేల కోట్లు వచ్చాయి. ఇదే క్రమంలో ఏపీ సర్కార్ మద్యం అమ్మకాలపై 2 శాతం డ్రగ్ రీహ్యాబిలిటేషన్ సెస్ విధించాలని నిర్ణయించింది. ఇది మద్యం ప్రియులపై అదనపు భారంగా ఉండగా దీని ద్వారా మరో రూ.100 కోట్లు ప్రభుత్వానికి ఆదాయంగా రానుందని తెల్సుతోంది. ఇప్పటికే రౌండ్ ఆఫ్ చార్జీల రూల్స్ కొంత విమర్శలను అందుకుంటున్న సమయంలో సెస్ గురించి ఏపీ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు తెరచి ఉంచేందుకు వీలు కల్పించింది. ఇదే క్రమంలో డిజిటల్ చెల్లింపులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావటంపై ఉండి ఎంఎల్ఏ రఘురామ కృష్ణ రాజు సైతం హర్షం వ్యక్తం చేశారు. రాయల్ ఛాలెంజర్స్ విస్కీ క్వార్టర్ రూ.230, విస్కీ క్వార్టర్ రూ.230, మెక్ డొవెల్స్ విస్కీ క్వార్టర్ రేటు రూ.180, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ క్వార్టర్ రూ.150గా ఉన్నాయి. ఇదే క్రమంలో మ్యాన్షన్ హౌస్ క్వార్టర్ ధర రూ.240, ఓల్డ్ మాంక్ రమ్ క్వార్ట్ రూ.230, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ రూ.200 ఇలా

చెప్పుకుంటూ పోతో కొత్త మద్యం అమ్మకాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుతం షాపులు దక్కించుకున్న వారికి వారం రోజుల కోసం తాత్కాలిక లైసెన్సులు జారీ చేయబడ్డాయి. దీని తర్వాత పూర్తి స్థాయి రెండేళ్ల కాలానికి సంబంధించిన కొత్త లైసెన్సులను వ్యాపారులు అందుకోనున్నారు. 5 ఏళ్ల తర్వాత మంచి లిక్కర్ అందుబాటులోకి వస్తున్నందున ఏపీలో మందుబాబులో సంతోషంలో ఉన్నప్పటికీ సెజ్, రౌండాఫ్ వంచి చర్యలు భారాన్ని మోపుతున్నాయని చాలా మంది అంటున్నారు.ఇదే క్రమంలో ఏపీలో ప్రైవేటు వ్యక్తుకు లిక్కర్ షాపుల వేలంపాట ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అయితే షాపులను దక్కించుకునే విషయంలో స్థానిక అధికార పార్టీ నేతల నుంచి సమస్యలు వస్తున్నాయనే ఆరోపణలు వచ్చిన వేళ సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో షాపులు దక్కించుకున్న వ్యక్తులకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకునేదేలేదని బాబు హెచ్చరించారు. దాదాపు 70 మంది ఎమ్మెల్యేలు ఈ విషయంలో ఇన్వాల్వ్ అయినట్లు ప్రస్తుతం తెలుస్తోంది.

తొమ్మిది మంది వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తొలగింపు

మొదటి పేజీ తరువాయి...

అప్పగించారు. కొత్త టాస్క్‌ని చేపట్టడం కోసం ముఖ్యమంత్రి భద్రతను ఎన్ఎస్‌జీ నుంచి సీఆర్‌పీఎఫ్‌కి మార్చడానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ టీం ఇటీవల ఢిల్లీ వెళ్లినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సమాచారం ప్రకారం, ఈ తొమ్మిది మందిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సీఆర్‌పీఎఫ్ చేపడుతున్న అధునాతన భద్రతా అనుసంధాన(ఏఎస్ఎల్) ప్రోటోకాల్‌ని కలిగి ఉంటారని తెలుస్తోంది. ఏఎస్ఎల్ ప్రోటోకాల్ ప్రకారం.. వీఐపీలు సందర్శించాల్సిన ప్రదేశం మొత్తం భద్రతా అధికారుల నిఘాలోకి వెళ్లిపోతుంది. ఇలాంటి ప్రోటోకాల్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, గాంధీ కుటుంబంలోని ముగ్గురితో సహా ఐదుగురికి ఈ ప్రోటోకాల్ ఉంది. యాంటీ టెర్రర్ ఆపరేషన్స్ నిర్వహించే ఎన్ఎస్‌జీ కమాండోలను ఇకపై పూర్తిగా టెర్రర్ ఆపరేషన్లపై దృష్టిసారించేలా చేయడం కేంద్ర ప్లాన్‌గా తెలుస్తోంది. వీరిని వీఐపీ భద్రత విధుల నుంచి తప్పించే ప్రణాళిక 2012లోనే తయారైంది. కేంద్రం ఎన్ఎస్‌జీని పునర్నిర్మాణం చేయాలని భావిస్తోంది. ఎన్ఎస్‌జి తీవ్రవాద వ్యతిరేక, హైజాక్‌కి వ్యతిరేక ఆపరేషన్స్ చేయడానికి వీలు కలుగుతుంది. వీఐపీ భద్రతా నుంచి ఎన్ఎస్‌జీని విత్ డ్రా చేసిన తర్వాత 450 మంది భద్రతా బాధ్యతల నుంచి రిలీవ్ అవుతారు.

త్వరలో ఇంటింటికి ఫైబర్ నెట్

మొదటి పేజీ తరువాయి...

టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చంటూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు.మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా తీసుకొని విధానపర నిర్ణయం తీసుకొని పాలసీని ఇనిషియేట్ చేస్తామన్నారు. దీనివల్ల అనేక టెలికాం మ్యానుఫ్యాక్చరర్స్ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలో దీనిని తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఐటీ శాఖల మంత్రి జ్యోతిరాధిత్య సిందియా, పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఐటీ మినిస్టర్ల కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున టీ ఫైబర్, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌కు సంబంధించి గ్రామంలోని ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా వారికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 అనంతరం భారత నెట్ అని ఫేస్ టు ఫేస్ వన్ అని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసుకొని అండర్ గ్రౌండ్‌లో ఫైబర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత అని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు వివరించారు. ఈ నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. ఆ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. దాదాపు రూ. 1600 కోట్లకు పైగా నిధులు అవసరమని, వాటిని తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. గతంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని తీసుకు వెళ్లారని గుర్తు చేశారు. అటవీ ప్రాంతాలకు సంబంధించి ఫైబర్ నెట్‌వర్క్ కోసం అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఈ అనుమతుల అంశాన్ని కేంద్రం పరిష్కారం చేయాలని తాము కేంద్రాన్ని కోరామన్నారు. దీనిపై కేంద్రం సైతం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు 190 దేశాల ప్రతినిధులు, 3 వేల మంది పారిశ్రామికవేత్తలు, 400 మందికి పైగా ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. అలాగే తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు దాదాపు 900 స్టార్టప్ కంపెనీలు 120 దేశాల నుంచి తరలి వచ్చాయి. ఈ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తుంది.

ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న...
దేశాలతో దోస్తానా ఉండదు

పాక్‌కు చురకలు వేసిన విదేశాంగ మంత్రి జయశంకర్

ఇస్లామాబాద్ అక్టోబర్ 16(నిఘా న్యూస్) పాకిస్థాన్‌లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో మాట్లాడిన భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్.. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటు వాద కార్యకలాపాలు ఉంటే, ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్‌సీఓ స్పందించాలని అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పూల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్, పాక్ సహా ప్రపంచ దేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలాఉంటే, ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు. ఈసందర్భంగా జైశంకర్, షెహబాజ్‌లు కరచాలనం చేసుకొని కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఎస్సీవో సదస్సులో భారత బృందానికి జైశంకర్ నేతృత్వం వహిస్తారు. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబరులో అప్పటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌లో పర్యటించారు.

జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర

పదేళ్లుగా అభివృద్ధి పనులను నిలిపివేసిన బీజేపీ
కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ అక్టోబర్ 16(నిఘా న్యూస్) తీహార్ జైల్లో తనను చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. పార్టీ ప్రజా ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో కేజ్రీవాల్ ప్రసంగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇచ్చేందుకు నిరాకరించారని సకాలంలో ఇంజెక్షన్ తీసుకోకపోతే చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు తీహార్ జైల్లో చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే, ఉచిత విద్యుత్ పథకం ఎత్తేస్తారన్నారు. పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు.ఇక తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఢిల్లీలో ప్రజల కోసం పనిచేస్తున్నందున తనను జైలుకు పంపారని తెలిపారు. తాను బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వ

నారాయణపేటలో బుధవారం భారీ వర్షంతో ఆర్టీసీ బస్టాండ్ లో నీళ్లు ఆగడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్టాండ్ లో పిక్కల వరకు నీళ్లు ఆగడం వలన ప్రజలకు అవస్థలు. ఎప్పుడు వర్షం వచ్చినా బస్టాండ్ లో ఇలాగే నీళ్లు ఆగుతాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ వారు బస్టాండ్ లో నీళ్లు నిలువకుండా చూడవలసిన అవసరం ఉందని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.

–నారాయణపేట, అక్టోబర్ 16 (నిఘా న్యూస్):

ఇందిరమ్మ కమిటీలను స్వాగతించిన సిపిఎం

అర్హులకు అన్యాయం జరగకూడదని విజ్ఞప్తి

అడ్డగూడూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదని సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను సీపీఎం పార్టీగా స్వాగతిస్తుందని అన్ని అన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కేవలం వాళ్ల పార్టీ నాయకులకు మాత్రమే పెట్టుకొని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేశారని వాపోయారు. అదే విధంగా సంక్షేమ పథకాలు లబ్ధిదారుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అధికారులు చిత్తశుద్ధితో పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఏదైతే గతంలో అకాల వర్షాలకు నష్ట పోయిన ఇండ్లను పరిశీలించారు. అలాంటి లబ్ధిదారులకు మొదటి స్థానంలో అవకాశం కల్పించాలని కోరారు.

సిపిఎం గ్రామ కార్యదర్శిగా నరసింహ

వలిగొండ, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో సిపిఎం 11 గ్రామ శాఖ మహాసభ సిపిఎం సీనియర్ నాయకులు గాజుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మండల సిపిఎం కార్యదర్శి సిరిపంగి స్వామి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఎనుగుల నరసింహ సహాయ కార్యదర్శిగా సలిగంజి రాజయ్య ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా కల్పించిన ఎమ్మార్వో

రికార్డులను పరిశీలిస్తామని హామీ

తూప్రాన్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): తూప్రాన్ మండల ఎమ్మార్వో విజయలక్ష్మి మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ పరిధి రావెల్లి శివారులో గల 288 సర్వేనెంబర్ భూమిని అక్రమంగా కబ్జా చేసుకుంటున్నారని మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన వ్యవసాయదారులు. బుధవారం సంబంధిత ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తూ కార్యాలయం ముందు ధర్నాకు దిగడం జరిగింది. దీని దృష్ట్యా సంబంధిత ఎమ్మార్వో విజయలక్ష్మి దీనిపై స్పందిస్తూ గతంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిలో కొంతమంది పేద రైతులకు వ్యవసాయ నిమిత్తం పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన ఈ భూమిలో ఎవరైతే సక్రమంగా పంట పండించుకొని వ్యవసాయం చేసుకుంటారో వారికి ఈ భూమిపై హక్కు ఉంటుందని తూప్రాన్ మండల ఎమ్మార్వో తెలిపారు.

మల్లాపూర్ లో గ్యార్వి షరీఫ్ ఉత్సవం

మల్లాపూర్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం నాచారం–మల్లాపూర్ ప్రాంతంలోని చాంద్ పాషా దర్గాలో దర్గాహ్ కమిటీ మెంబెర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సలనా గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం ఎస్ఐ మైబెల్లి, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి రఫిక్, మదర్ వలి, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వసతి గృహాలకు తాళాలు.. బిఆర్ఎస్ నాయకుల నాటకాలు

మోత్కూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): గురుకుల వసతి గృహాలకు తాళాలు అనే విషయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న నాటకాల్లో ఇది ఒక భాగం అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనం చేయాలని చూస్తున్నారని యాదాద్రి జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు కర్నే జ్యోతి అన్నారు. ఆమె బుధవారం మాట్లాడుతూ దశాబ్దాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నిత్యం పేద ప్రజల కోసం, పేద విద్యార్థుల కోసం ఆలోచిస్తుందనడానికి ఉదాహరణంగా ఇటీవల ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు నిదర్శనం అని,పది నెలల లోపు డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. 10 సం.రాలలో నిర్వహించిన కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పేపర్స్ మొత్తం లీకేజ్ వ్యవహారం మూడు పూలు ఆరు కాయలు లాగా ఉండేది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించి పోస్టింగులు ఇవ్వడం జరిగిందని దశాబ్దాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికి సొంత భవనాలు లేవు కానీ 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ కోట్ల విలువ చేసే పార్టీ కార్యాలయాలు కట్టుకునేటప్పుడు మాత్రం ఎస్సీ,ఎస్టీ,బీసీ పిల్లలు గుర్తుకు రాలేదని, ఇప్పుడు ఉన్న గురుకులాల అద్దె భవనాలు దాదాపు సింహభాగం బిఆర్ఎస్ నాయకులవే ఎక్కువగా ఉన్నాయి.ఈ భవనాల్లో అరకొర సౌకర్యాలు కల్పించి లక్షల కొద్ది బిల్లులు గత ప్రభుత్వం నుండి పొందేవారు. ఇప్పుడు వారే కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా యజమానులు భవనాలలో రిపేర్లు చేయించి సకల సౌకర్యాలు కల్పించాలని, మళ్లీ విద్యార్థులను, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

సివరేజీ సూపర్వైజర్ లక్ష్మణ్ నిర్లక్ష్యం

డ్రైనేజీ పరిష్కారానికి కార్పొరేటర్ ఫోన్ చేసినా పలకని వైనం

అంబర్ పేట, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): బాగ్ అంబర్ పేట్ డివిజన్ మల్లికార్జున్ నగర్ లో డ్రైనేజీ సమస్యపై నిఘా దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి స్థానిక కార్పొరేటర్ పద్మ స్పందించారు. డ్రైనేజీతో రోగాల పాలవుతున్న బస్తివాసులు – పట్టించుకోని జలమండలి అధికారులు అనే శీర్షికతో బుధవారం వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కార్పొరేటర్ హుటా హుటిన మల్లికార్జున నగర్ బస్తీని సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే కార్పొరేటర్ జలమండలి క్షేత్రస్థాయి సిబ్బందిని పిలిపించి మ్యాన్ హెూళ్లలలో పేరుకు పోయిన షిల్టును తీయించారు. అయితే ఈ సెక్షన్ కు సివరేజీ సూపర్వైజర్ గా పనిచేస్తున్న లక్ష్మణ్ మల్లికార్జున్ నగర్ బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు బస్తీ వాసులు ఆరోపించారు. బస్తీని సందర్శించిన కార్పొరేటర్ లక్ష్మణ్ కు ఫోన్ చేసి అక్కడికి రావాలని ఆదేశించినా అతను స్పందించలేదని తెలిసింది. దాదాపు రెండు గంటలు సేపు అక్కడ ఉన్న కార్పొరేటర్ తిరిగి గురువారం జలమండలి డీజీఎం విష్ణువర్ధన్, మేనేజర్ మాజీద్ లతో కలిసి తిరిగి బస్తీని సందర్శించి డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.

ఫుట్ ఫాత్ లను ఆక్రమించుకొని యధేచ్ఛగా వ్యాపారం

తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు

చిలుకానగర్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఫుట్పాత్లను యదేచ్ఛగా ఆక్రమించుకొని వ్యాపారులు చేస్తుండంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తున్నామని పదేపదే పేర్కొన్న అధికారులు కొన్నిచోట్ల నామ్కే వాస్తేగా ఆక్రమణలు తొలగించి చేతులు దులుపుకున్నారు. ఉప్పల్ నుండి చిల్కానగర్ కి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా వ్యాపారులు యదేచ్ఛగా ఫుట్ పాత్ లపై యదేచ్ఛగా పెర్మనెంట్ నిర్మాణాలు చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కనీసం పాదాచారులు వాహనదారులు వెళ్లేందుకు ప్రతిరోజు సాయంత్రం ఉదయం నానా తంటాలు పడాల్సి వస్తుంది. ఫుట్ఫాత్లను పూర్తిగా ఆక్రమించుకొని వ్యాపారులు చేస్తుండడంతో వాహనదారులు రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయవలసి వస్తుంది. దీంతో ఆ రహదారి పూర్తిగా ఇరుగుగా మారి ఆ రోడ్డున వచ్చిపోయే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయి. గణేష్ నగర్ గాంధీ విగ్రహం నుండి చిల్కానగర్ చౌరస్తా వరకు యదేచ్ఛగా ఫుట్ పాత్ లు ఆక్రమణ గురయ్యాయి. కుషాయిగూడ నుండి ఉప్పల్ కు నడిచే 117 బస్సు లు ఈ రహదారి నుండే వెళ్తుంటాయి. ఒక్కోసారి ఆ బస్సులు ఇరువైపుల నుండి ఒకేసారి వచ్చినప్పుడు పూర్తిగా ఆ రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అవుతుంది. బస్సు వెళుతున్నప్పుడు కనీసం వాహనం వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ముఖ్యంగా శ్రీనివాస హైట్స్ ముందు ఇరువైపులా ఫుట్ ఫాత్ లు పూర్తిగా ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈ రహదారి నుండి చిలుకా నగర్, హేమ నగర్, నాచారం, మల్లాపూర్, బోడుప్పల్ వాసులు ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. నాచారం మల్లాపూర్ పారిశ్రామికవాడలో పనిచేసే కార్మికులు కూడా ఈ రోడ్డునే వినియోగిస్తుంటారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఫుట్ పాత్ ను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

కుల గణన కాంగ్రెస్ తోనే సాధ్యం

- దేశవ్యాప్తంగా కుల గణనకు ప్రధాని వ్యతిరేకం
- కులగణనకు రాజకీయ పార్టీలు సహకరించాలి
- జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎంపీ వీహెచ్

అంబర్ పేట్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): బీసీ కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కులగణన చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబర్ పేట అలీకేఫ్ చౌరస్తాలో గల మహాత్మా జ్యోతారావు పూలే విగ్రహానికి బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి వీహెచ్ పాలాభిషేకం చేశారు. ఏడు బిందెలతో పాలాభిషేకం చేసిన అనంతరం వీహెచ్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ లో బీసీ కులగణన పై ఏడు నెలల క్రితం నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఏడు నెలల తరువాత జీవో రావడంతో ఏడు బిందెల పాలతో జ్యోతిరావు పూలే విగ్రహానికి అభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. దేశానికి మొదటిసారి ఒక బీసీ ప్రధానికి నరేంద్ర మోడీ రావడాన్ని స్వాగతించామని, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాడుతుందని, బీసీ కులగణన చేపడతారని ఎదురు చూసామని తెలిపారు. అయితే నరేంద్రమోడీ కుల గణన పై నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్నారని, 90 శాతం ఉన్న ప్రజలకు అన్యాయం జరుగుతుందని భావించి లెక్కలు తీసి ఈ కులగణన చేయాలని నిర్ణయించారన్నారు. రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు జీఓ జారీ చేసిందన్నారు. ఈ నెల 24 నుంచి కులగణన జరుగుతుందని, ఇంటికి వచ్చిన అధికారులకు ప్రతి ఒక్కరు తప్పకుండా ఇంట్లో ఉన్న వారి సంఖ్యను, కులం తదితర అన్ని వివరాలను తెలియజేయాలని సూచించారు. దీని ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, ప్రమోషన్లు వస్తాయని, త్వరలో జరుగబోయే పంచాయతీ, నగర పాలక సంస్థల్లో మంచి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు. కులగణనకు అన్ని పార్టీల వారు ముందుకు వచ్చి సహకరించాలని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ప్రజలకు సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పి.జ్ఞానేశ్వర్ గౌడ్, పులిజగన్, దిడ్డి రాంబాబు, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, యూసుప్ అప్సర్ జహీ, రామ్మోహన్, కోటం అనిల్ కుమార్,గడ్డం శ్రీధర్ గౌడ్, జమీల్, శ్రీనివాస్ రెడ్డి,తోట జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలలోనే టీచర్ ఉద్యోగం

వెంకటాపురం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం బెస్త గూడెం గ్రామ పంచాయతీ వాడ గూడెంకు చెందిన జాడి కళ్యాణి 2004 డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి, ఎస్ జి టి ఉపాధ్యాయురాలుగా ఎంపిక కాగా తన స్వగ్రామం అయిన బెస్త గూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి నుండి నియామక పత్రం స్వీకరించి వెంటనే పాఠశాలలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కళ్యాణి విద్యాభ్యాసం గురించి వివరిస్తూ తను పుట్టింది ఈ గ్రామమేనని,1వ,తరగతి నుండి 5వ తరగతి వరకు ఇక్కడే చదివానని, ఉన్నత విద్య పట్టణ ప్రాంతంలో చదివానని తెలిపారు. అంతేకాకుండా తనకు ప్రాథమిక విద్యను నేర్పిన మొదటి గురువు కృష్ణారావు ప్రస్తుతం ఈ పాఠశాలలోనే ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారని,ఆయనతో కలిసి టీచరుగా పనిచేయడం గర్వంగా ఉందని తెలియజేస్తూ ముందుగా గురువు కృష్ణారావు ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం గ్రామస్తులు, సహఉపాధ్యాయులు, గురువు కృష్ణారావు కళ్యాణిని అభినందించారు.

నందిగామలో అమ్మోరు తల్లి విగ్రహ ప్రతిష్ట

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్/నందిగామ, అక్టోబరు 16 (నిఘా న్యూస్): మండల కేంద్రంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణముల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. మండల కేంద్రంలో స్థాపించిన పోచమ్మ దేవాలయాలను సందర్శించి పూజలు చేశారు.సకల దేవతల ఆశీస్సులతో సర్వ కార్యములలో విజయం సిద్ధించాలని, అందరినీ చల్లగా చూడాలని ఎమ్మెల్యే మొక్కుకున్నారు. వేడుకల్లో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,దేపల్లె కుమారస్వామి గౌడ్, నాయకులు జిల్లెల్ల రామ్ రెడ్డి, బి,లక్ష్మయ్య యాదవ్,జె,సుదర్శన్ గౌడ్, జంగ నరసింహులు, చెంది తిరుపతిరెడ్డి, బొమ్మగల నర్సింలు, కుందారం వెంకట్ రెడ్డి, నవపేట్ రవీందర్ గౌడ్ ,శివగల్ల సుమన్, చిందం నర్సింలు, చాకలి నరసింహులు, ఎస్టి సెల్ శ్రీను నాయక్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్మన్

తూప్రాన్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు డ్రైనేజీ పూర్తిగా పాడవడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయిజుద్దీన్, ఏ.ఈ.సాయిరాం రెడ్డితో కలిసి అక్కడికి చేరుకొని పరిశీలించారు. అంతేకాకుండా తక్షణమే స్థలంలో వెంటనే కొత్త డ్రైనేజీతో పాటు దానిపై కప్పునీ నిర్మించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, చింతా రవీందర్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలు.. రాజకీయ జోక్యం లేకుండా వేయాలి

మోత్కూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): అర్హులైన పేదలందరికి పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకత పాటించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం గ్రామ కమిటీల ఎంపిక మొదలు పెట్టబోతుందని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికి అందే విధంగా పారదర్శకంగా జరగాలని అన్నారు. గత 15 సంవత్సరాలుగా ఇండ్ల కోసం ఎదిరి చూస్తున్న పేదలకు నిష్పక్షపాతంగా ఇండ్లు మంజూరు చెయ్యాలని అన్నారు. గతంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చిన పద్దతిలోనే అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని కోరారు.

వలిగొండలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు

వలిగొండ, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ హాజరు కావడం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు లోడే లింగస్వామి, మారోజు అనిల్, దయ్యాల వెంకటేశం, ఎదురుగట్ల వెంకటేశం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగురి అమర్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, మండల యువమోర్చా అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎలిమినేటి వెంకటేశం, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అమనగంటి శివ, రేగు శ్రీధర్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

భువనగిరి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మండలం గోకారం గ్రామం నుండి రాధారపు దానయ్య, కట్ట రామ నరసింహ, వెములకొండ వెంకటేష్, శనిగారపు సిద్దప్ప,శనిగారపు రాజు,కట్ట లక్ష్మణ్, కట్ట బాలయ్య,కట్ట బిక్షం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అంగన్వాడి భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడి

శ్రీకాకుళం, అక్టోబరు 16 (నిఘా న్యూస్): శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలం చింతల బడవంజ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్ర భవనాన్ని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ద్వారా గ్రామంలో ఉన్న బాలింతలకు, గర్భిణీలకు, చిన్న పిల్లలకు, ప్రతిరోజు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులు అంగన్వాడి వ్యవస్థను ఉపయోగించుకోవాలని అన్నారు. చిన్నారులకు మొదటి గురువుగా అంగన్వాడి టీచర్ బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శాంతి శ్రీ , సిడిపిఓ విమల కుమారి, అంగన్వాడి సూపర్ వైజర్ జ్యోతిలక్ష్మి, మండల ఎన్డీఏ కుటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ లో విశిష్ట ఆసుపత్రి ప్రారంభం

పహాడీషరీఫ్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): తుక్కుగూడలో విశిష్ట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రైవేట్ దవాఖాన యాజమాన్యం పేదలకు అందుబాటులో వైద్యం ఉండేలా చూడాలన్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి అవసరమైన పరీక్షలు మాత్రమే చేయాలి అన్నారు. డబ్బుల కోసం కక్కుర్తి పడి అనవసరమైన పరీక్షలు చేయవద్దని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్, మాజి చైర్మన్ కాంటెకర్ మధుమోహన్, కౌన్సిలర్లు రాజమోని రాజు ముదిరాజ్, జపాల భావన సుధాకర్, బాకీ విలాస్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, శ్రీధర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షుడు బరిగల రాకేష్ గౌడ్, లవ కుమార్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో.. మార్పులు చేర్పులు పకడ్బందీగా నిర్వహించాలి

బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్

తాండూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ఓటరు జాబితాను పరిశీలించి మార్పులు, చేర్పులు ఉంటే పొరపాట్లు కాకుండా, పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ వై.వెంకటేష్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వై.వెంకటేష్ అధ్యక్షతన బి.ఎల్.ఓ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో ఉంటే తొలగించాలని సూచించారు. అదేవిధంగా ఒక వార్డులో నివసించే వారి పేర్లు, వేరే వార్డు ఓటరు జాబితాలో ఉంటే వారు నివసించే వార్డులోనే వారి పేర్లను చేర్పించాలని వెల్లడించారు.

ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ఫార్మసీ కేంద్రం

పీహెచ్ సిని ప్రారంభించిన మంత్రి దామోదర

సంగారెడ్డి/నిజాంపేట్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లాలోని నిజాంపేట్ లో బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యం విద్య అందించడమే ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. నిజాంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తాం అన్ని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ప్రతి 35 కిలోమీటర్ కు ఒక ఫార్మా సెంటర్ ఏర్పాటు చేస్తామని అలాగే నిజాంపేట్ పీహెచ్ సి హాస్పిటల్ 24 గంటలు వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్య తీసుకుంటానని పేర్కొన్నారు. అనంతరం మంత్రి హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి జిల్లా కలెక్టర్ పల్లూరి క్రాంతి. ప్రణాళిక సంఘం చైర్మన్ నగేష్ శెట్కార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సాగర్ శెట్కార్, డి ఎం హెచ్ వో డాక్టర్ గాయత్రి దేవి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సంధ్యారాణి వైద్యాధికారి రాజేశ్వర్ తాసిల్దార్ నాగజ్యోతి మాజీ ఎంపీటీసీ సబితా లింగారెడ్డి కాంగ్రెస్

సీనియర్ నాయకులు రాధాకృష్ణ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి. జలా శంకర్ జింకల వెంకటేష్ సయ్యద్ మిషికిన్ మాజీ ఎంపిటిసి మన్నె కృష్ణ గోగుల సంగమేష్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు నెల రోజుల పాటు ఉచిత టీకాలు

జిల్లా పశు వైద్యాధికారి డా.వి.కృష్ణ

అడ్డగూడూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుంట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న నివారణ టీకాలను పశువులకు సద్వినియోగం చేసుకోవాలని రైతులతో, పశు పోషకులతో జిల్లా వైద్యాధికారి డాక్టర్.వి.కృష్ణ అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలోని పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం పశు వులకు గాలికుంట వ్యాధుల సోకకుండా నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వి.కృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి అనేది ప్రమాదకరమని ఈ వ్యాధి సోగిన పశువులకు నోటిలో,కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మెయ్యక నడవలేని స్థితిలో పశువులు ఉంటాయన్నారు. రైతులు, పశుపోషకులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించి వ్యాధి సోకకుండా కాపాడుకోవాలని అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు పరిసరాల్లో ఉన్న గ్రామాలలో ఈనెల 15 నుంచి నవంబర్14 వరకు

నెల రోజులపాటు పశు వైద్య సిబ్బంది గ్రామాలలో వర్యటించి ఆవులు, ఎద్దులు, గేదెలకు ఉచిత గాలికుంటూ టీకాలు వేస్తారని అన్నారు. పశువులకు టీకాలు వేయించిన రైతుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని పశు వైద్య సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి, వీఎల్ఏ శ్రీరాములు, వి.ఏ.ఈశ్వరయ్య, గోపాలమిత్ర బండి కొమరయ్య, రైతులు, పశు పోషకులు తదితరులు

మరణించిన ఏఎస్ఐ కుటుంబానికి భరోసా

భద్రత చెక్కులు అందించిన కమిషనర్ సుదీర్ బాబు

మల్కాజిగిరి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ కంట్రోల్ రూంలో ఏఎస్ఐగా పనిచేస్తున్న కె.వెంకట రమణారెడ్డి ఏప్రిల్ నెలలో అనారోగ్యంతో మరణించారు. అయితే వారికి భద్రత పరంగా ప్రభుత్వం నుండి అందవలసిన మొత్తం చెక్కులను కుటుంబ సభ్యులకు అందించారు. బుధ వారం రాచకొండ కమిషనర్ కార్యాలయంలో సీపీ సుదీర్ బాబు చేతుల మీదుగా. 7,80,040 రూపాయల మొత్తం చెక్కులను అందజేయడం జరిగింది. రమణారెడ్డి భార్య విజితకు ఐదులక్షల ఎనభై వేల నలభై రూపాయలు, కూతురు అనన్యకు రెండు లక్షలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి సంక్షేమం తమ బాధ్యత అని, ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని

సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మకు మంత్రి సురేఖ పూజలు

తాడ్వాయి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ములుగు జిల్లాలలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారమ్మలను అటవి పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని అమ్మవార్లకు నిలువెత్తు బంగారం, పసుపు, కుంకుమ సమర్పించారు.అనంతరం తమ మనవడు శ్రీయాన్స్ తలనీలాలు ఇచ్చి సమ్మక్క సారమ్మల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. కాగా మంత్రి సురేఖ దంపతులకు గిరిజన పూజారులు అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మక్క సారలమ్మ జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తుచేశారు. దేవాదాయశాఖ తరఫున మంత్రిగా తాను,గిరిజన బిడ్డ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన మంత్రి సీతక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. తమ ఆరాధ్య దైవమైన సమ్మక్క సారమ్మలను ప్రతియేడు దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు, నష్టాలు గట్టెక్కాలనీ, రాష్ట్ర ప్రదాత

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని వనదేవతలను వేడుకున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధ బోయిన జగ్గారావు, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, నాగులమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లు, కుటుంబీకులు కొండా మురళీధర్ రావు, కూతురు సుస్మితా పటేల్, అల్లుడు అభిలాష్ ఉన్నారు.

గోపరాజుపల్లి నుండి మూసీ వరకు రోడ్డు నిర్మించాలి

వలిగొండ, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో పాల సెంటర్ నుండి మూసీ యేటి వరకు, వేములకొండ చెరువు వరకు సీసీ రోడ్డు నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గోపరాజు పల్లి గ్రామంలో సిపిఎం 11వ గ్రామ శాఖ మహాసభ సిపిఎం సీనియర్ నాయకులు గాజుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి మూసీ యేటి వరకు రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం ప్రయాణం కొనసాగిస్తారని ప్రస్తుతమున్న మట్టి రోడ్డు గుంతల మయమై రైతులను ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి గోపరాజుపల్లి గ్రామంలో పాల సెంటర్ నుండి మూసి యేటి వరకు వేములకొండ చెరువు వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేసి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్మశాన వాటిక ఎదురుగా ఉన్న 4వ వార్డు కాలనీలో సీసీ రోడ్డును నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో 57 సంవత్సరాలు నిండి అర్హులుగా ఉన్న వృద్ధులందరికీ వృద్ధాప్య పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లను నిర్మాణం చేసి ఇవ్వాలని చిత్తాపురం గోపరాజు పల్లి గ్రామాల మధ్యన బీటి రోడ్డు వెంట మూసుకుపోయి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న కంప,పిచ్చి చెట్లను వెంటనే తొలగించాలని గోపరాజు పల్లి చివారు నుండి దుప్పెల్లి వరకు బీటి రోడ్డు నిర్మించాలని గ్రామంలో అర్హులఅందరికీ రైతు రుణమాఫీని చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పిన్ పట్టాలను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు సలిగం జి.నరసింహ, గాజుల వెంకటేశం, మంద సంజీవ, సలిగంజి మురళీకృష్ణ, గణేష్, గాజుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం

ఉప్పల్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్" (1945) ఆవిర్భావం సందర్భంగా ప్రపంచ ఆహార దినోత్సవాన్ని మొదటసారి జరుపుకున్నారని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు ఆహారకొరత ఉన్న దేశాల ఆర్థికస్థితిని వివరిస్తూ ఎలాంటి ఆహార ఉత్పత్తులు అవసరమో తెలియ చేశారు. కళాశాల జంతు శాస్త్ర శాఖధిపతి డా.ఎ.రవిప్రసాద్ మాట్లాడుతూ ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి, అవి దేహంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనే విషయాలను వివరించారు. అలాగే వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.ఆర్.చంద్రసాగర్ మాట్లాడుతూ మన దేశ ప్రజానీకానికి ఎలాంటి ఆహారం అవసరమో తెలియజేసి, వివిధ రాష్ట్రాలలో వాతావరణానికి అనుకూలంగా ఉండే ఏఏ పంటలను పండిస్తున్నారో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధిపతులు డా.జి.తిరుపతయ్య, డా.యన్.రాజశ్రీ, కె.గీత, డా.వి.శ్రీనివాసరావు, ఎస్.యమున, జి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశంలో చెత్త వేసిన వ్యక్తికి జరిమాన

బాలాపూర్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలో చెత్త వేసినందుకు కైలాష్ అనే వ్యక్తికి 5 వేల రూపాయలు జరిమానా విధించినట్లుగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఇళ్లలోని చెత్తను స్వచ్ఛ ఆటోలో తడి, పొడి చెత్త వేర్వేరుగా వేయాలని, ఖాళీ స్థలాల్లో, నిర్మానుష్య ప్రదేశాల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకూడదని, అలా చేస్తే జరిమాన తప్పదని ఆయన హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు.

కోస్గి ఎస్ఐగా బాల్ రాజ్

నారాయణపేట, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా కోస్గి ఎస్ఐగా కె.బాల్ రాజ్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ కు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ కోస్గి, ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. కోస్గి మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం శాంతి భద్రతను కాపాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ సూచించారు.

చెత్తరహిత డివిజన్ గా చిలుకా నగర్

కార్పొరేటర్ బన్నాల హామీ

చిలుకానగర్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత శానిటేషన్ సిబ్బందితో బుధవారం కార్పొరేటర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ గీతా చిల్కానగర్ డివిజన్ శానిటేషన్ సిబ్బంది శానిటేషన్ సూపర్వైజర్, ఎస్ ఎఫ్ ఏ లు, జవాన్లతో కార్పొరేటర్ కార్యాలయంలో చిల్కానగర్ డివిజన్ లోని శానిటేషన్ సిబ్బంది పనితీరును, ఇంటింటికి వెళ్లే గార్బేజ్ సేకరించే రిక్షాల పనితీరుపై సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జీవిపీ పాయింట్స్ వద్ద కెమెరాలు ఏర్పాటుకు కాలనీల సంఘాలు ముందుకు వస్తున్నాయని వారితో సమన్వయ పరుచుకుంటూ జీవీపీ పాయింట్లు వద్ద ఎటువంటి చెత్త పడకుండా చూడాలని అదేవిధంగా స్వీపింగ్ వ్యవస్థలో ఎటువంటి అలసత్వం లేకుండా పని జరగాలని వారిని ఆదేశించడం జరిగింది. సమావేశంలో సిబ్బంది కొరత ఉందని కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది. కార్పొరేటర్ జిహెచ్ఎంసి కమిషనర్ తో మాట్లాడి సిబ్బందిని పెంచే ఏర్పాటు, వారి వేతనాల పెంపు గురించి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సమీక్ష సమావేశంలో సానిటరీ సూపర్వైజర్ జగన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సానిటరీ చిల్కానగర్ డివిజన్ కి సానిటరీ సూపర్వైజర్ గా పదోన్నతి పొందిన జగన్ ను శాలువాతో కార్పొరేటర్ బన్నాల గీత సత్కరించారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

- రహదారుల విస్తరణకు 17 కోట్లు విడుదల
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగా రెడ్డి

పహాడీషరీఫ్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ప్రభుత్వం నిధుల విడుదలతో గ్రామీణ రహదారులకు మహర్దశ కలిగిందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఉండెల బాబూరావు, ఏకుల మహేందర్ కురుమ, మండలఎస్టి సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్ అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 91 నియోజకవర్గాలలో 641 పనులు చేపట్టడానికి 1323 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణం కోసం 1377 కోట్ల రూపాయలు కేటాయింపులో మహేశ్వరం నియోజకవర్గ గ్రామీణ రోడ్ల విస్తరణకు మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కెఎల్.ఆర్.కృషి వల్ల 17 కోట్ల రూపాయలు కేటాయించిందం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు, కెఎల్ ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గ ఇంచార్జీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించేలా ప్రభుత్వ పెద్దలను కలిసి గతంలో వినతిపత్రాలతో పాటు, ప్రతిపాదనలు అందజేశారు. ఫోర్త్ సిటీ, ఫార్మా, మెట్రో కారిడార్, హెల్త్, ఎడ్యుకేషన్ హాబ్ లతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతున్న తరుణంలో రోడ్ల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం హర్షనీయమని వారు తెలిపారు. ఇప్పటికే ఫాక్స్ కాన్ లాంటి అంతర్జాతీయ కంపెనీలతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకూ పెద్ద పీట వేస్తుందని వారు తెలిపారు.

పరిశుభ్ర హైదరాబాద్ కార్యక్రమం ప్రారంభం

మల్కాజిగిరి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి పివీఎన్ కాలనీ లో పరుశుభ్రత హైదరాబాద్ కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ హాజరైనారు. 16 నుండి 22 వరకు వారం రోజుల పాటు డివిజన్ లో ఈ కార్యక్రమం జరగనున్నది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం ద్వారా రోడ్లకు ఇరువైపుల వ్యర్థాలు శిధిలాలు పడి ఉన్నటువంటి వాటిని ఈ కార్యక్రమం ద్వారా తొలగించడం జరుగుతదని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఇల్లు ఆధునికరించే సమయంలో నిరూపయోగ వ్యర్థలను జీహెచ్ఎంసి సంబంధిత విభాగానికి తెలియ జేయాలి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 120 1159 కు ఫోన్ చేసినట్లయితే వారు తక్కువ ఖర్చు తో తొలగిస్తారని ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పద్మజా ప్రియా జోనల్ విభాగం, కె.మంజుల, చింత శ్రీనివాస్ పారిశుధ్య అధికారి, బాబు, సత్యనాయణ, కిషోర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

రాయచోటి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా కొండూరు సతీష్ రాజు తన విధులను ముగించుకొని తన స్వగ్రామం శిబ్యాల వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనం నుంచి కింద పడి ఆస్పత్రి యందు చికిత్స పొందుతూ మృతి చెందారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డి.ఎస్.పి.ఆదేశాలతో సీఐ వరప్రసాద్ మరియు సిబ్బంది తన స్వగ్రామం వైకుంఠ రాచపల్లి లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే పోలీసు శాఖ ఘన నివాళులు అర్పించారు. లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా కొండూరు సతీష్ రాజు తన విధులను ముగించుకొని తన స్వగ్రామం శిబ్యాల వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనం నుంచి కింద పడి ఆస్పత్రి యందు చికిత్స పొందుతూ మృతి చెందారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డి.ఎస్.పి ఆదేశాలతో సీఐ వరప్రసాద్, సిబ్బంది తన స్వగ్రామం వైకుంఠ రాచపల్లిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే పోలీసు శాఖ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

ప్రజా ఆరోగ్య అధికారి డా.సాయిబాబా యాదవ్

హైదరాబాద్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునే విధంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు చైతన్య పరచాలని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ వెల్లడించారు. గగన్ మహల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డి.బి.ఆర్ మిల్స్ డాక్టర్ అవంతి, గగన్ మహల్ డాక్టర్ రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బందితో కింగ్ కోటి సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి వారికి ప్రభుత్వ ఆసుపత్రులలోనే అన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. బర్త్ ప్లాన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకొని, గర్భిణి స్త్రీలకు సురక్షిత, సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా కృషి చేయాలని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలు రక్తహీనత భారిన పడకుండా తగు వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. మాతా శిశు ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని స్పష్టంగా వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రసవాలు తగ్గించి, ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందితో కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ అమృత, పి హెచ్ ఎన్ విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,గ్రామాల్లో విజబుల్ పోలీసింగ్, నేరాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ కార్యాలయం, ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ కార్యాలయం తనిఖీ చేసి సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు,అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో సిడి ఫైల్స్, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించి, కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయాఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్,పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ.రమాకాంత్, ట్రెని ఎస్ఐ రాహుల్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

ముదిరాజ్ మహాసభ.. అంబర్ పేట నూతన కార్యవర్గం ఏర్పాటు

అంబర్ పేట, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ బాగ్ అంబర్ పేట్ డివిజన్ సీనియర్ కమిటీని ఏర్పాటు చేశారు. ముదిరాజ్ మహాసభ డివిజన్ అధ్యక్షుడిగా జె.సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బి.శ్రీకాంత్ ముదిరాజ్,మోర శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా శాతం సురేష్ బాబు ముదిరాజ్, కోశాధికారిగా మోర శ్రీరాములు ముదిరాజ్, కార్యదర్శిగా జెట్టి కృష్ణ ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా కొంగరి శ్రవణ్ ముదిరాజ్, శాతం బాబు ముదిరాజ్, కార్యవర్గ సభ్యులుగా మోర సత్యం ముదిరాజ్, మంగళపర్తి నారి ముదిరాజ్, మేకల శ్రీరామ్ ముదిరాజ్,తలారి సతీష్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు నియమితులయ్యారు.

ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటు

మేడ్చల్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటునకు బుధవారం ఉమ్మడి మేడ్చల్ మండలం, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఉమ్మడి మేడ్చల్ మండలం ఏ,బ్లాక్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల్, మున్సిపల్, కార్పొరేషన్,పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ఛైర్మెన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ సభ్యులు, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ లు మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకి కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): మహిళ అదృశ్యం అయిన ఘటన బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రానికి చెందిన రింకి కంద్పన్ (24), వృత్తి కూలి మండల పరిధిలోని బందరావిరాల గ్రామంలో నివాసం ఉంటుందని 15న (మంగళవారం) ఒంటి గంట ప్రాంతంలో తను నివాసముంటున్న ఇంటి నుండి కనబడకుండా పోయిందని తెలిపారు. అదృశ్యం అయిన మహిళ రింకీ ఎత్తు 5.2 ఫీట్, చామచాయ రంగు, నల్లటి కళ్ళ, తెలుగు, హిందీ భాషల్లో మాట్లడగదని ఆచూకీ తెలిసిన వారు కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి పోన్ నం.8712662293, పి.ఎస్ నం.8712662650 లకు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రామన్నపేట విద్యుత్ ఏడిగా కట్ట శ్రీకాంత్.

సన్మానం చేసిన ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు

రామన్నపేట, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): రామన్నపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడి గా కట్ట శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన ఏడి కట్ట శ్రీకాంత్ ని ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపెల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల బిక్షపతి, సహాయ కార్యదర్శి నరసింహ, జిల్లా నాయకులు లక్ష్మీ నరసింహ, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ దేశపాక దొడ్డి అశోక్, రామన్నపేట సెక్షన్ లీడర్ కొమ్ము సైదులు, వలిగొండ సెక్షన్ లీడర్ అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి లక్ష రూపాయల చెక్కు

చంద్ర గిరి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): పాకాల మండలం మాజీ తెలుగు యువత అధ్యక్షుడు మాన్యం కిషోర్ నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలుగుదేశం పార్టీ సహాయనిధికి లక్ష రూపాయల చెక్కును బుధవారం అందజేశారు.రాష్ట్ర సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలసి లక్ష రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది.తన వంతుగా సహాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ తెలుగు యువత అధ్యక్షుడు మాన్యం కిషోర్ ని ముఖ్యమంత్రి అభినందించారు. ఆపద వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ ఇలాగే స్పందించి సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

ఇల్లందు పట్టణంలో ఏక్త హౌస్ నందు మదత రమ, వెంకట్ గౌడ్ దంపతుల కుమార్తె ఆధ్య పుట్టినరోజు వేడుకలను మదత అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని కేక్ కట్ చేశారు.

-ఇల్లందు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్):

ముశిపట్ల గ్రామంలో నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

మోత్కూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): మండలంలోని ముశిపట్ల గ్రామం శివనగర్ లో రూ.లక్ష యాభై వేలు స్వంత వ్యయంతో దాత అగమాటి అరుణ రామ్ రెడ్డి అందించగా, మాజీ సర్పంచ్ ఫైళ్ల విజయ నర్సిరెడ్డి సహకారం తో నిర్మించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫైళ్ల సోమిరెడ్డి, గుఱ్ఱం లక్ష్మీ నరసింహ రెడ్డి నీళ్ల శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండా సత్తయ్య, కెమిడి సైదులు, మాజీ ఉపసర్పంచ్ బోనగిరి నర్సింహ, సత్తయ్య, భూషిపాక రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): పేదల పాలిట పెన్నిధి సిఎం రిలీఫ్ ఫండ్ అని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ అన్నారు. బుధవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

జోరు వానలతో స్తంభించిన జనజీవనం

పశువులు గొర్రెలు మేకల మేత ఇక్కట్లు

రామసముద్రం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): రామసముద్రం మండలం బంగాళాఖాతంలో గత మూడు రోజులగా ఏర్పడిన అల్పపీడనంతో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.రైతులు పంట పొలాలు దెబ్బతింటాయేమో అని బెంగ పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పశువులు గొర్రెలు మేకలకు మేతమేయడానికి కూడా తెరపివ్వకుండా వర్షం పడుతుండటంతో పాడి రైతుల ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజులుగా పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెలవులు కూడా ప్రకటించారు. ఎప్పటికప్పుడు ఎలాంటి అవాచనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఎంపీడీవో, రెవెన్యూ సిబ్బందిగ్రామాలలో పర్యవేక్షణ చేస్తున్నారు. గ్రామాలలో తాగునీటి కలుషితం కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

వారం రోజులకే కూలిన డ్రైనేజీ నిర్మాణం

మాజీ ఎంపీపీ జల్లిపల్లి ఆరోపణలు

అశ్వారావుపేట, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి సెంట్రల్ లైటింగ్ కొరకు నిర్మిస్తున్న డ్రైనేజీ 20 మిట్లర్ల మేర కూలిపోవటాన్ని పరిశీలించారు. మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట లో సెంట్రల్ లైటింగ్ పనుల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చొరవతో అశ్వారావుపేటకు సెంట్రల్ లైటింగ్ కు రు.23 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించటం జరిగింది.కానీ ప్రభుత్వం మారక కొందరి నాయకుల స్వలాభం కోసం గత ప్రభుత్వంలో వేసిన టెండర్లను మార్చేసి కమిషన్ల కోసం కాంట్రాక్టర్ ను మార్చేసి,పనులను నాణ్యత లేకుండా చేస్తున్న పట్టించుకునే నాథుడే లేడు.దానికి నిదర్శనమే డ్రైనేజీ పోసిన వారం రోజులకే అశ్వారావుపేటలో కురిసిన చిన్నపాటి వర్షానికే సుమారు 20 మీటర్ల మేర డ్రైనేజీ గోడ కూలిపోవడంపై మండల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కూలిన డ్రినేజిని గోడ శకలాలను తొలగించటంమే కాకుండ కొత్తగా డ్రైనేజీ పోయడం కూడా జరిగింది. అలాగే డ్రైనేజీలో ఎక్కడ కూడ కనీసం ఒక్క ఐరన్ రాడ్డు ఉపయోగించలేదు, నాసిరకం ఇసుక,నాసిరకం సిమెంట్ వాడడం వల్లనే ఇలా జరిగిందని,ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను మానుకొని దగ్గరుండి పనులలో నాణ్యత లోపాలను సరిచేసి పనులు పూర్తి చేయాలని

ఆయన కోరారు. ఇప్పటి వరకు జరిగిన పనులలో ఏఇ,డిఇ స్థాయిలో ఉన్న అధికారులు దగ్గరా ఉండి చెపించాల్సిన పనులను గ్యాంగ్ మెన్ లు దగ్గర ఉండి పరిశీలిస్తున్నారని,అందుకే కాంట్రాక్టరు ఇష్టా రాజ్యంగా వ్యవహరించడం వల్లనే ఇలా జరుగుతుందని వారు అన్నారు.అలాగే ప్రస్తుత శాసన సభ్యులు కూడ ఈ పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి అశ్వారావుపేటను అందంగా తీర్చిదిద్దుతారని వారు కోరారు. అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు అడ్డు రాదని ప్రజలకు మంచి చేస్తే మద్దతు ఇస్తుందని,అలాగే పనులలో అలసత్వం వహిస్తే సహించేది ఉండదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జుజ్జూరు వెంకన్న బాబు, మండల నాయకులు యుఎస్ ప్రకాష్ రావు,అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యావరపు సంపూర్ణ, పెరయిగూడెం పార్టీ ప్రెసిడెంట్ చిప్పనపల్లి బజారయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీతంపల్లెలో పల్లె పండుగ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): మండలంలోని సీతంపల్లె గ్రామంలో బుధవారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీల అభివృద్ధి అటకెక్కిందని, వాటి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, గ్రామంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

డ్రోన్లతో వర్ష ప్రభావంపై అంచనా

రాయచోటి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావాన్ని అంచనా వేసేందుకు అధికారులు డ్రోన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం జిల్లాలోని చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులను కూడా నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. వాగులు, వంకలు, నదులు, లోతట్టు ప్రాంతాలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు డ్రోన్తో పరిరక్షిస్తూ జిల్లా కేంద్రానికి సమాచారం ఇస్తున్నారు.

నేడు వాల్మీకి జయంతి వేడుకలు

రామసముద్రం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): రామసముద్రం మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘ నాయకులు పెద్దలు తెలిపారు. గురువారం ఉదయం వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అన్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క వాల్మీకి సోదరులు కుల సంఘ పెద్దలు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గుమ్మడిదల, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 56 లక్షల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం కాబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, నరేందర్ రెడ్డి, తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి, కాట్పాడి రైల్వే డబుల్ లైన్ కోసం భూ సేకరణ

చంద్రగిరి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): పాకాల తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల చిత్తూరు తిరుపతి ప్రయాణికుల సమస్యలపై స్పందించిన గుంతకల్ డివిజన్ రైల్వే డిఆర్ఎం.ఎం.విజయ్ కుమార్ ను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా పాకాల రైల్వేస్టేషన్‌ను గుంతకల్ డివిజన్ రైల్వే డిఆర్ఎం విజయ్ కుమార్ స్పందించి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. పాకాల రైల్వేస్టేషన్ ను మోడ్రన్ రైల్వే స్టేషన్ గా తీర్చిదిద్దామని అన్నారు. కాట్పాడి-పాకాల మీదుగా తిరుపతి రైల్వే స్టేషన్ వరకు డబుల్ రైల్వే ట్రాక్ పనులు త్వరలోనే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగస్తులు, ప్రజల సౌకర్యార్థంగా పాకాల మీదుగా వెళ్లేటట్టు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పాకాల ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ దగ్గర బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరగా,డిఆర్ఎం పరిశీలిస్తామని అన్నారు. పరిశీలనలో భాగంగా ప్రస్తుతం తిరుపతి కాట్పాడి రైల్వే డబుల్ లైన్ నిర్మాణం కోసం 45 కి.మీ. చేపట్టడానికి పాకాల, చంద్రగిరి, తిరుపతి రూరల్ పరిధిలో సుమారు 37 ఎకరాలు భూ సేకరణ చేపట్ట డానికి సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారు వర్చువల్ విధానంలో

పాల్గొని సూచించగా ఆ మేరకుచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జేసి శుభం బన్సల్ కూడా వారితోపాటు పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్ జి.సెక్షన్ డిటి భాస్కర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి

రాయచోటి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లాలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన విషయం అందరూ తెలిసిందే అని 'మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి' అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అష్రఫ్, 'జమాయత్ ఉలమ-ఎ-హింద్' రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు ఇందాదుల్లా ఖాస్మిలు అన్నారు. ఎవరు భయభ్రాంతులకు గురి కావలసిన అవసరం లేదన్నారు. బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారీ వర్షాల విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, దురదృష్టవశాత్తు విపత్తు సంభవిస్తే జిల్లా యంత్రాంగానికి మా సంస్థ ద్వారా ఎటువంటి ఆహార సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని వారు చెప్పారు. గతంలో చెరువులు, నదులు, వరదలు వర్షాలకు గురైన కాలనీల వాసులు భయపడాల్సిన అవసరం లేదు. అందరూ ధైర్యంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, బ్రిడ్జిల వద్ద నిన్నటికి, నేటికి పరిస్థితుల్లో తేడా ఉండవచ్చు అటువైపు వెళ్ళకుండా జాగ్రత్తగా

ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు, జమాయత్ ఉలమ -ఎ-హింద్ కమిటీ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అందరూ చెరువు కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టి వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడు, ఆజాద్ వెల్ఫర్ సొసైటీ అధ్యక్షుడు షాహూల్ హమీద్, ఎం.హెచ్.పి.ఎస్.బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మస్తాన్, పట్టణ అధ్యక్షుడు అమీర్జాన్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై.. దాడుల నివారణకు కమిటీలు నియమించాలి

హైదరాబాద్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొడుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ కమీషనర్ హనుమంతరావును కలసి వినతి పత్రం సమర్పించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాలలో కమిటీలను పునరుద్ధరించాలని

కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

హెడ్ కానిస్టేబుల్ ను పరామర్శించిన జిల్లా ఎస్పీ

శ్రీకాకుళం, అక్టోబరు 16 (నిఘా న్యూస్): హెడ్ కానిస్టేబుల్ కే రవీంద్ర రావు ఆరోగ్య, బాగోగులను తెలుసుకొని స్వయంగా పరామర్శించిన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పరామర్శించారు. కె.రవీంద్ర రావు విధి నిర్వహణలో భాగంగా విజయవాడలో బందోబస్తు విధులు నిర్వర్తిస్తుండగా ఆకస్మికంగా అనారోగ్యానికి గురి కావడంతో సదురు విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ విజయవాడ పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి హెడ్ కానిస్టేబుల్ రవీంద్రరావును విజయవాడ ఆయుష్ కేర్ హాస్పిటల్ నందు మెరుగైన చికిత్స అందించేటట్లు చర్యలు తీసుకున్నారు.తదుపరి విజయవాడ ఆయుష్ కేర్ హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి, ఆయన స్వగృహమైన టెక్కలి అయ్యప్ప నగర్ లో నివాసానికి చేరుకున్నారు. ఈ మేరకు

బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి హెడ్ కానిస్టేబుల్ స్వగ్రామమైన టెక్కలి అయ్యప్ప నగర్ లో అతను ఇంటికి వెళ్లి రవీంద్రరావు ఆరోగ్య బాగోగులు, పరిస్థితులు తెలుసుకొని ఏటువంటి సహాయం కావాలన్నా అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. అధైర్య పడకుండా నిర్భయంగా ఉండాలన్నారు. త్వరగా కోలుకోనేందుకు మెరుగైన వైద్యం అందేటట్లు చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచనలు చేశారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైతే ఇంక మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు, సిఐలు ఈమైనల్ రాజు,ఎ.విజయ కుమార్, కాశీబుగ్గ ఎస్ఐ ఎం.చంద్ర రావు ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.

వందవ జన్మదిన వేడుకలు జరుపుకున్న వృద్ధురాలు

ఉత్సాహంగా పాల్గొన్న కుటుంబ సభ్యులు

పటాన్ చెరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల కేంద్రానికి చెందిన చాలక్ లక్ష్మీబాయి తల్లి శాంతాబాయి 100వ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి శాంతాబాయి తన కూతురు లక్ష్మీబాయి ఇంట్లో ముని మనుమలు, కుటుంబ సభ్యుల సమక్షంలో తన వందవ పుట్టిన రోజును ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. శాంతాబాయి ఆరోగ్యంగా జీవిస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె నాలుగో తరం ముని మనుమలు, బిడ్డలు ఒకే చోట చేరి జన్మదిన వేడుకల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. శాంతాబాయికి నలుగురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు, కోడళ్ళు, అల్లుళ్ళు, ముని మనుమలు కలిపి కుటుంబ సభ్యులు మొత్తం 70 మంది ఉన్నారు. నాలుగు తరాలకు పెద్దదిక్కుగా ఉంది శాంతాబాయి. సంపూర్ణ ఆరోగ్యంతో వందో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న శాంతాబాయితో కుటుంబ సభ్యులు ఫోటోలు, స్వియచిత్రాలు తీసుకొని సందడిగా గడిపారు. ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులందరూ మాతృమూర్తి శాంతాబాయి ఆశీర్వాదాలు పొందారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): అభివృద్ధి పనుల అన్నింటిలో నాణ్యత ఉండాలని, పనులన్నీ అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఎస్సీ కాలనీలో బుధవారం ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాలువ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న రెండు లైన్ల కాలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మనం చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఐజీ కాలనీలో శానిటేషన్ డ్రైవ్

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానా

భారతినగర్ కార్పొరేటర్ సింధు

భారతి నగర్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమాన తప్పదని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆధర్ష్ రెడ్డి హెచ్చరించారు. బాధ్యతగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆమె కోరారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో "రిమూవల్ ఆఫ్ లెగసి వేస్ట్" 21 రోజుల శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం కార్పొరేటర్ సింధు ప్రారంభించారు. సంకల్ప గ్రౌండ్ ప్రాంగణంలో జిహెచ్ఎంసి సిబ్బంది,బాబ్కట్ సహకారంతో చెత్తా, చెదారాన్ని తీసివేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంఐజి కాలనీలో ప్రతి పార్క్ చుట్టూ, రోడ్డు పక్కన ఉన్న దెబ్రిస్, చెత్తను శుభ్రం చేయాలని శానిటేషన్సిబ్బందినిసూచించారు. కాలనీ వాసులు చెత్తా, చెదారాన్ని బయటవేయకుండా ఇళ్లకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ఇష్టం వచ్చినట్టు చెత్తా, చెదారాన్ని వేయకూడదని చెప్పారు. బహిరంగ ప్రదేశాలల్లో చెత్త వేస్తే భారీ జరిమానాతో పాటు కటిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో కాలనీ సొసైటీ డైరెక్టర్లు వెంకట్ రావు, సుబ్బారావు, నారాయణ గౌడ్, జిఎచ్ఎంసి మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ వెంకటేష్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఆటోనగర్ లో వర్షాలు నేపథ్యంలో ఇబ్బందులు

మున్సిపల్ కమిషనర్,మౌర్య

జి,నరసింహా యాదవ్

తిరుపతి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను తిరుపతిలోని రెండవ డివిజన్ ఆటోనగర్ నందు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, తిరుపతి నగర మున్సిపల్ కమిషనర్ అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాలు పరిసర నివాసాల యందు ప్రజలు ఇబ్బందులను అడిగి తెలుసుకుని వెంటనే వారికి తగిన సహాయ సహకారాలను అందిస్తూ అదేవిధంగా రాబోవు రెండు రోజులు కూడా వర్షాలు తీవ్రంగా ఉన్నందువలన ప్రజల అప్రమత్తంగా ఉండాలని తగు సౌకర్యాలు కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వ వారు ఏర్పాటు చేసి ఉన్నారు కావున టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రజలు అడిగి తెలుసుకోవడం అదేవిధంగా ముంపు ప్రాంతాలకు ప్రత్యేక బృందాలను ప్రభుత్వంఏర్పాటు చేసి ఉన్నందున అధికారులకు తెలియపరిచి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు వినాయక సాగర్ ప్రాంతాల నందు సందర్శించి వర్షం ప్రభావం వలన చేరుతున్న నీటిని ఎక్కడ నిలవనీయకుండా ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా అధికారులను అప్రమత్తం చేయడం తగు సౌకర్యాల కోసమే పార్టీ శ్రేణులను కూడా రంగంలోకి దింపి ఎలాంటి విపత్తులు జరిగిన కూడా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సమాయత్తం చేశారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా కూడా ఏడు నియోజకవర్గాల్లో కూడా వాయుగుండం వర్ష ప్రభావము వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ఏ విధమైనటువంటి ప్రాణా నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులను కోరుతూ అదేవిధంగా ఆయా నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులు కూడా అధికారులకు సహాయ సహకారాలు అందించి బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా తుఫాను తీరం దాటే ప్రాంతాలందు ఉన్న ప్రజలందరూ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి పునరావాస శిబిరాలందు చేరుకోవాలని అక్కడ సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ తుఫాను విపత్తు నుండి ప్రజలు సురక్షితంగా బయటపడేంతవరకు పోలీస్ సిబ్బంది గానీ ఫైర్స్ సిబ్బంది గాని అదేవిధంగా విద్యుత్ సిబ్బంది మున్సిపల్ అధికారులు పార్టీ, శ్రేణులు అందరూ కూడా తక్షణ సహాయం ప్రజలకు అందించడానికి సిద్ధంగా ఉండాలని కూడా పిలుపునిచ్చారు.

గీతంలో సైబర్ సెక్యూరిటీ వారోత్సవం

ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహణ

పటాన్ చెరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24 వరకు 'సైబర్ సెక్యూరిటీ వారోత్సవం-2024'ను బెంగళూరులోని వేమన ఇన్-స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో నిర్వహించనున్నారు. బెంగళూరులోని సైబర్ సెక్యూరిటీ ఎస్టీసీ, ఐ ట్రిపుల్ ఈ కంప్యూటర్ సొసైటీల సౌజన్యంతో, వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్దేశించు కున్నట్టు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నిరంజన్ అప్పస్వామి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అక్టోబర్ 21న ప్రారంభోత్స వేడుకతో ఆరంభమవుతుందని, ఆ తరువాత హైదరాబాద్-లోని హిటాచీ ఇండియాకు చెందిన విశాల్ కల్లా 'సైబర్ భద్రతా చర్యలు. డిజిటల్ యుగం కోసం పరిశ్రమ అంతర్దృష్టులు, పరిష్కారాలు' అనే అంశంపై స్ఫూర్తిదాయక కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. అదే సమయంలో, గురురాజ్ దేశ్-పాండే వేమన ఇన్-స్టిట్యూట్లో 'చిన్న బగ్-ల నుంచి ప్రధాన ఉల్లంఘనల వరకు: సైబర్ దాడి కథనాలు' అనే అంశంపై ప్రసంగించి, వాస్తవ ప్రపంచ సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై లోతైన అవగాహనను కల్పిస్తారన్నారు. అదే రోజు మధ్యాహ్నం 'బిగ్ సైబర్ ఇన్ఫర్మేటిక్స్'పై ఫోరెన్సిక్ కార్యశాలను ప్రొఫెసర్ ఎస్.దిలీప్ నిర్వహిస్తారని డాక్టర్ నిరంజన్ తెలియజేశారు. అక్టోబర్ 22న, 'సెక్యూర్ ఐడియాథాన్' పేరిట పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు పురస్కారాలను అందజేస్తారని, దీనికి ఎటువంటి రుసుము లేదని, అయితే పేర్ల నమోదు తప్పనిసరని అన్నారు. ఇక ఈ వారోత్సవాలకే తలమానికం లాంటి 'సెక్యూర్ హాక్' పేరిట 24 గంటల హ్యాకథాన్ అక్టోబర్ 23న ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మరునాడు రాత్రి 12 గంటలకు ముగుస్తుందని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు పురస్కారాలుం టాయని, ఐ ట్రిపుల్ ఈ జట్లకు నామమాత్రపు (రూ.70) రుసుము, ఇతరులు రూ.100 చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సైబర్ భద్రత యొక్క సంక్లిష్టతలపై అవగాహన ఏర్పరచడానికి, తరువాతి తరం సైబర్ సెక్యూరిటీ నిపుణులను ప్రేరేపించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను విద్యార్థులకు సమకూర్చడం లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నట్టు డాక్టర్ నిరంజన్ వివరించారు. ఆసక్తి గలవారు తమ పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం https://linktr.ee/homepage.cyber-week లింక్-ను సందర్శించాలని, లేదా 81230 33210ను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు కార్తిక్, ప్రహర్ష

గన్నవరం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): నంద్యాలలో జరుగు బోయే పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 14,17 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి యం. నాగ కార్తిక్, అండర్ -17 విభాగం లో అలాగే 7 వ తరగతి విద్యార్థిని డి.ప్రహర్ష అండర్-14 విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు పి.ఉమా దేవి బుధవారం నాడు పత్రికలకు తెలిపారు. విజయవాడ నున్న ఉన్నత పాఠశాల లో మంగళవారం నాడు జరిగిన జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన కార్తిక్, ప్రహర్ష లు చక్కటి క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో సెలక్షన్ కమిటీ వీరిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఎంపికైన కార్తిక్, ప్రహర్ష నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి యస్. జి.యఫ్ ఫెన్సింగ్ పోటీలలో కృష్ణా జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఉమా దేవి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ఉమా దేవి తో పాటు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

పల్లె పండగతో గ్రామాలకు పూర్వ వైభవం

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గన్నవరం నియోజకవర్గం యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలంలోని సిరివాడ గ్రామం లో రూ.20లక్షల వ్యయంతో నిర్మించునున్న 300 మీటర్లు సిసి రోడ్డుకు, ఆరుగొలను గ్రామం రూ.19 లక్షల వ్యయంతో నిర్మించునున్న 2 సిసి రోడ్ల కు, కానుమోలు గ్రామం లో రూ.23లక్షల వ్యయంతో నిర్మించునున్న 415 మీటర్లు సిసి రోడ్డుకు, పెరికిడు గ్రామంలో రూ.14లక్షల వ్యయంతో నిర్మించునున్న 237మీటర్లు సిసి రోడ్డుకు, కొయ్యూరు గ్రామంలో రూ.13లక్షల వ్యయంతో నిర్మించునున్న 200 మీటర్లు సిసి రోడ్డుకు, బొమ్ములూరు గ్రామంలో రూ.8.50లక్షల వ్యయంతో నిర్మించునున్న 139 మీటర్లు సిసి రోడ్డుకు, బాపులపాడు గ్రామంలో రూ. 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న 4 సీసీ రోడ్లకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్ల రూపాయలతో 30 వేల అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాలలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, వంటి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించి, పల్లెసీమలను ప్రగతి సీమలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'పల్లె పండుగ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ గన్నవరం అధ్యక్షులు చలమలశెట్టి రమేష్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య

రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మండల కార్యదర్శి పుట్టా సురేష్, స్థానిక నాయకులు మాదల శ్రీను ఎరాబోయిన కుమారస్వామి కొండలరావు మండల అప్పారావు సుందర్ కుమార్ గోపాలకృష్ణ వేములపల్లి శ్రీనివాసరావు, తుమ్మల బ్రహ్మాజీ బేత శేషు కుమార్, మూల్పురి వెంకటరత్నం చింతల అప్పారావు దుర్గారావు చెడుగుండి శివ శంకర్ వేగిరెడ్డి పాపారావు, బేతాళ ప్రమీలారాణి సుబ్బారావు, ఆంజనేయులు, కొల్లు వీర వెంకట సత్యనారాయణ తూమాటి సాంబశివరావు కృష్ణారావు కాటూరి విజయభాస్కర్ కొల్లి చందు నితీష్ కుమార్ ప్రసాద్ చిన్నాల చిన్న దుట్టా శివన్నారాయణ, శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు కూటమి నేతలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో దేవాలయాలపై పెరిగిన దాడులు

- హిందూ దేవాలయ జోలికొస్తే ప్రతిఘటనలు తప్పవు
- ముఖ్యమంత్రి రేవంత్ స్పందించాలి
- జిల్లాలో బిజెపి హిందు సంఘాల అందోళనలు జిల్లా ఎస్పీకి
- బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి
- డి ఎస్పి సత్తయ్య గౌడ్

సంగారెడ్డి, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విష సంస్కృతి పెరిగి పోతుందని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నాలు నిత్యం జరుగు తున్నవని రాష్ట్రంలో జరిగే ఘటనలే నిదర్శనమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అన్నారు. బుధవారం సదాశివపేట పట్టణం 11 వార్డు హనుమాన్ దేవాలయంలో వినాయక విగ్రహం ధ్వంసం చేసిన ఘటన స్థలం సందర్శించారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ హైదారాబాద్, సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయ పై అల్లరి ముకలు దాడులు చేసి దేవత విగ్రహాలను ధ్వంసం చేరన్నారు. నేడు సదాశివపేటలో హనుమాన్ దేవాలయం ఉన్న వినాయకుని విగ్రహం ధ్వంసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో హిందు దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రతి హిందువు మొదట పూజలు చేసే దేవుడు వినాయకుడిని తెలిపారు. ఏ పార్టీ ఐన రాజకీయల కోసం ఈ ఘటనలు చూడరాదని పేర్కొన్నారు. ఎన్నికల్లో సమయం లో రాజకీయాలు మాట్లాడాలి తప్ప ప్రతి ఒక్కరూ ఈ దుర్మార్గపు చర్యలను ఖండించాలని పిలుపు నిచ్చారు. హిందూ సమాజం మేలుకోవాల్సిన

అవసరం ఎంతైయిన ఉందని అన్నారు. హిందు దేవాలయల జోలికివస్తే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో హోమ్ మంత్రి ఉన్నాడా ఉంటే ఈ అనైతిక దాడులపై దృష్టి పెట్టాలన్నారు. రెండు రోజుల్లో నింధితులను పోలీసు పట్టు కొక పోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. బిజెపి శ్రేణులు హిందూ సంఘాల అధ్వర్యంలో పేట పోలిస్టేషన్ ముందు ఆందోళన దిగారు. జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు ఘటన స్థలం చేరుకొని పరిశీలించారు. ఆందోళన కారులను శాంతింప జేశారు. నిందితులని త్వరలో పట్టుకుట్టమని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి వోదెల మాణిక్ రావ్ హిందు సంఘాల నాయకులు పాల్గొన్నారు. క్లూస్ టిమ్ రంగంలోకి: డి ఎస్పి సత్తయ్య గౌడ్ సదాశివపేట పట్టణం 11 వార్డు హనుమాన్ దేవా లయంలో మంగళవారం రాత్రి వినాయక విగ్రహం ధ్వంసం చేశారని బస్తివాసి మనోహర్ పిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రకరకాల సోషల్ పుకార్లు పుట్టించే ప్రయత్నాలు చేసినా అలాంటి వదంతులు నమ్మకూడదని తెలిపారు. క్లూస్ టీమ్ రంగంలోకి దింపడం జరిగిందని తెలిపారు. త్వరలోనే నింధితులనను పట్టుకొట్టమని పేర్కొన్నారు.

కుల గణనపై బీసీ సంఘాల హర్షం

మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి విక్రమ్ గౌడ్ పాలాభిషేకం

హైదరాబాద్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం అంబర్పేట్ అలీ కేఫ్ చౌరస్తా దగ్గర మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జనగణన జరిపించి స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని హామీ మేరకు ఇక్కడ కాంగ్రెస్ ను అధికారం తీసుకురావడం జరిగినది వచ్చిన వెంటనే అసెంబ్లీ చేసి బీసీల కులగన చేస్తానని ముఖ్యమంత్రి జీవో నెంబర్ 26, 150 కోట్లు బడ్జెట్ విడుదల చేయడమైనది 9 నెలలు గడిచిన పని కావడం లేదని పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని సంప్రదించగా టూరిజం ప్లాజా హోటల్లో మీటింగ్ ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా పిలిచి మా సమస్యలు చెప్పిన యెడల మీరు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టకపోతే మేము మిలీనియం మార్చి పద్ధతిలో రాష్ట్రాన్ని బందుకు పిలుపునిస్తావని అధ్యక్షులు హెచ్చరించారు. అలా వద్దని నేను ముఖ్యమంత్రి ఒప్పిస్తా ముఖ్యమంత్రి మెప్పిస్తా రాహుల్ గాంధీ మాట నిలబెడతా అని మాకు మాట ఇచ్చి ఈ నెల

10వ తారీఖున మమ్ములను దాదాపు 15 మందిని ముఖ్య బీసీ నాయకులు వినిపించి ముఖ్యమంత్రి సమక్షంలో కుల జనగణ చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఇచ్చిన 24 గంటల్లోపే జీవో నెంబర్ 18 తీసి కులగన జరిపిస్తానని హామీ ఇవ్వడం అయినది ఆయన ఇచ్చిన హామీతో, అధ్యక్షుల వారి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలాభిషేకం చేయడమైనది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘమురాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులుఎస్ దుర్గ గౌడ్, రాష్ట్ర మహిళా సంఘం నాయకులు సంధ్యారాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

సానిపాయి పంచాయతీలో.. నిధుల దుర్వినియోగంపై విచారణ

- రికార్డులను మాత్రమే పరిశీలిస్తే తెలియదన్న తెలుగు యువత
- గ్రామంలోకి వెళ్లి పరిశీలించాలని విజ్ఞప్తి

వీరబల్లి, అక్టోబర్ 15 (నిఘా న్యూస్): వీరబల్లి మండలంలోని సానిపాయి గ్రామ పంచాయతీలో పంచాయితీ నిధులు దుర్వినియోగంపై సెప్టెంబర్ 11 న జిల్లా కలెక్టర్ కు తెలుగు యువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు ఫిర్యాదు చేయగా రాజంపేట డిఎల్ పి ఓ ను విచారణ చేయమని జిల్లా కలెక్టర్ పంపినట్లు జనసేన నాయకులు నేతి రమేష్ బాబు, వెంకటేశు శ్రీనివాసులు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని డిపిఓ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్, డిపిఓ ఆదేశాల మేరకు సానిపాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టిన రాజంపేట డి.ఎల్.పి.ఓ రికార్డు తనిఖీ చేశారు. కనీసం క్యాష్ బుక్ పూర్తి స్థాయిలో ఎం బుక్ కూడా తీసుకురాకుండా గ్రామంలో పీల్డ్ లోకి పోకుండా కేవలం పంచాయతీ కార్యాలయంలో ఎలా విచారణ చేపడతారంటూ విచారణ అధికారులను ప్రశ్నించిన నేతి రమేష్. ఈ సందర్భంగా విచారణ అధికారులు మాట్లాడుతూ మేము పూర్తిస్థాయిలో రికార్డులు తేలేదు కొన్ని మాత్రమే ఉన్నాయని చెప్పారు. గ్రామ

సచివాలయంలో ఉన్న రికార్డులను పరిశీలిస్తే ఒక ఎంబి బుక్ లో రెండు రోడ్లకు గ్రావెల్ తోలినట్టు రికార్డ్ చేసి ఉన్నారు. ఆ వర్క్ చేయలేదు .పీల్డ్ లో పల్లెల్లోకి వెళ్లి ప్రజలను విచారించాలని కోరగా ఫీల్డ్ లోకి వెల్లకుండా విచారణ అధికారులు సచివాలయంలో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకొని మొత్తం ఎంక్వయిరీ చేసుకుని అవి నోట్ చేసుకొని అధికారులకు నివేదికలు ఇచ్చి, రెండు రోజులు తర్వాత గ్రామం లోకి వచ్చి పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని చెప్పి అసంబద్ధంగా విచారణ ముగించేసి విచారణ అధికారులు వెనుతిరిగారని అలా కాకుండా పూర్తి స్థాయిలో పీల్డ్ లోకి వెళ్లి విచారణ చేస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలుగుయువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు, జనసేన నాయికులు వెంకటేష్ రమా శ్రీనువాసులు మీడియా సమావేశంలో తెలిపారు.

గ్రామ దేవతలకు ప్రథమ బోనం

వరంగల్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలోని ఏకశిలా నగర్ లో బుధవారం బొడ్రాయి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగినది అనంతరం సాయంత్రం ఏడు గంటలకు ఆడపడుచులు ఇంటింటా బోనాల పండుగ నిర్వహించారు ఆడపడుచులు నెత్తిపై బోనం ధరించి తమ ఇంటి నుండి బొడ్రాయి వరకు బోనాలతో డబ్బు చప్పులతో నృత్యములు చేస్తూ అంగరంగ వైభవంగా బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా నగర్ బొడ్రాయి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నరకాసుర వధకు సదుపాయాలు కల్పిస్తాం: మేయర్ సుధారాణి

వరంగల్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలో దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 30 వ తారీఖున ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజలు వీక్షించటానికి తగు సదుపాయంలు ఏర్పాటు చేయిస్తానని మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి అన్నారు బుధవారం నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఛాంబర్ లో మేయర్ గుండు సుధారాణికి వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం నరకాసుర వధ ఉత్సవాలకు రాను రాను ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నందున సదుపాయలు పెంచమని అధ్యక్షులు మరుపల్ల రవి మేయర్ గుండు సుధారాణి కోరారు. ఈ కార్యక్రమంలో నరకాసుర ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి అవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు దూడ కొమురెల్లి, మిర్యాల ఆదిత్య, కుండే రాజు, సభ్యులు మరుపల్ల శివ, తౌటం నరసింహ, గౌడ రాము, కొమ్ము రాజు, కుండే కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

- రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు
- కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు.రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధర ని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

వివాదాస్పద ఎస్సై కరిముల్లా సస్పెన్షన్

అభం శుభం తెలియని ఓ దళితుడి ఉసురు పోసుకున్న ఎస్సై కరీముల్లా

రామాపురం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతల అండ దండలతో సర్వేపల్లి నియోజక వర్గంలో చెలరేగిపోయిన ఎస్సై కరిముల్లా ఇద్దరు ముస్లిం యువకులతో పాటు దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను బలితీసుకున్న వివాదాస్పద ఎస్సై. కరిముల్లా కొట్టిన దెబ్బలతో తీవ్ర అస్వస్థతకు గురై ఐదేళ్లుగా కోలుకోలేని అనికేపల్లి పంచాయతీ రామాపురానికి గిరిజన యువకుడు మహేష్. చివరకు పోలీస్ స్టేషన్ లోని రికవరీ బంగారు నగలను కూడా వదిలిపెట్టని కరిముల్లా. సొంత బంగార్లా కాజేసినట్టు ఆరోపణలతో అడ్డంగా బుక్ అయిన ఎస్సై విచారణలో వాస్తవమని తేలడంతో సస్పెండ్ చేసిన గుంటూరు రేంజ్ ఐజీ, కరిముల్లాను వెంటాడుతున్న ఇద్దరు ముస్లిం యువకులతో పాటు ఉదయగిరి నారాయణను బలితీసుకున్న పాపాలు.

లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులపై దృష్టి సారించండి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం, అక్టోబరు 16 (నిఘా న్యూస్): గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ వారు స్థానిక జిల్లా కోర్టు భవనం నందు జిల్లా పోలీసు ఆధికారులతో, ఎక్సైజ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే లోక్ ఆధాలాత్ డిసెంబరు14వ తేదీన రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులను ఎక్కువ చేయాలని కోరారు. అలాగే జైల్లో గల ముద్దాయిల పట్ల నల్సా అందిస్తున్న సేవలు గురించి చర్చిస్తూ త్వరితిగతన వారికి సాయం అందించే దిశగా లోక్ అదాలత్ కోర్టు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జాయింట్ కలెక్టర్, కె వి మహేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, పి భాస్కర రావు, 3వ అదనపు జిల్లా జడ్జి, ఎస్ ఎం ఫణి కుమార్, 4వ అదనపు జిల్లా జడ్జి, జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్ సన్యాసి నాయుడు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, కె ఎల్ వి హిమబిందు. ఎక్సైజ్ అధికారులు, పబ్లిక్ ప్రాసెక్యూటర్స్, సిహెచ్ సత్యనారాయణ, నాగభూషణ రావు పాల్గొన్నారు.

ఏపీలో నూతన వైన్ షాప్ లు ప్రారంభం

ఆనందం వ్యక్తం చేసిన మందుబాబులు

పాత వైన్ షాప్ సీజ్ చేసిన అధికారులు

రామసముద్రం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): రామసముద్రం మండల కేంద్రంలో మందుబాబులకు ఎట్టకేలకు అందుబాటులోకి నూతన వైన్ షాప్ అందుబాటులోకి వచ్చింది. గత ప్రభుత్వంలో నాణ్యత లేని మధ్యాన్ని విక్రయిస్తున్నారని ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ఆరోపణలు చేసిన విషయం మనకు తెలిసినదే అలాంటి నాణ్యతలేని మద్యం వల్ల ప్రజల మందుబాబుల ఆరోగ్యం క్షీణిస్తుందని అందుకున్న నాణ్యతతో కూడిన మద్యాన్ని తక్కువ ధరకే అందుబాటులోకి తెచ్చింది కొటమి ప్రభుత్వం బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి రామసముద్రం మండల కేంద్రంలో నూతన వైన్ షాపును ప్రారంభించి నూతన మద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు నూతన మద్యం పాలసీ తక్కువ ధరకే అందుబాటులోకి రావడంతో మందుబాబులు ఆనంద వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వైన్ షాపులు ప్రభుత్వమే నిర్వహించేది. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైన్ షాపును రామసముద్రం మండల కేంద్రంలో బుధవారం సాయంత్రంతో గడువు ముగియడంతో రెవెన్యూ అధికారులు ఎక్సైంజ్ అధికారులు అందులో ఉన్న మద్యం నిలవను స్వాధీనపరచుకున్నారు. అందులో ఉన్న ఫర్నిచర్ సిసి కెమెరాలు సిస్టమ్స్ వివిధ వస్తువులను స్వాధీనం చేసుకొని షాపును సీజ్ చేశారు.

సీమాప్‌లో... ఔషధ సుగంధ మొక్కల సాగుపై శిక్షణ

బోడుప్పల్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): హైదరాబాదు బోడుప్పల్ లోని కేంద్రీయ ఔషధ, సుగంధ పరిశోధన మొక్కల సంస్థ ఆవరణలో నవంబర్ 12-14 తేదీలలో నిమ్మగడ్డి, కాశగడ్డి, అశ్వగంధ తదితర ముఖ్య ఔషధ, సుగంధ వాణిజ్య పంటల సాగు, ప్రాసెసింగ్, నాణ్యత, మార్కెటింగ్ అంశాలపై ఆంగ్లంలో శిక్షణ ఇవ్వనున్నట్లు చీఫ్ సైంటిస్ట్ జి.డి. కిరణ్ బాబు తెలిపారు. నమోదు రుసుము రూ.3,500 రూపాయలు చెల్లించి నవంబరు ఎనిమిదవ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి. స్వయంగా శిక్షణకు హాజరు కావాలని వసతి సదుపాయము లేదని అధికారులు ప్రకటించారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో...

దొంగలు పడ్డారు

- **మున్సిపల్ కార్పొరేషన్లో ఇంటి దొంగల చేతివాటం**
- **కార్యాలయంలో మాయమవుతున్న విలువైన వస్తువులు**
- **జిల్లాలు దాటిన సామాన్లు,ట్రాక్టర్ ట్రాలీ, ఫాగింగ్ యంత్రాలు మాయం**
- **దొంగలకు వెన్ను దన్నుగా నిలుస్తున్న అధికార పార్టీ నాయకులు**
- **బాధ్యులు తెలిసినా చర్యలుకు జంకుతున్న వైనం**
- **బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి**

పీర్జాదిగూడ, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో వింత పరిస్థితి నెలకొంది. విలువైన వస్తువులు మాయమవుతున్నా మాకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలువైన వస్తువులు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. ట్రాక్టర్ ఇంజన్లు కనబడకుండా పోవడంతో పాటు, ట్రాలీలయితే ఏకంగా వేరే జిల్లాలో దర్శనమవడం పెద్ద చర్చనీయంశంగా మారింది.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చేతి వాటంతో ఏకంగా ట్రాక్టర్ ట్రాలీ మాయమై జిల్లాలు దాటించి అమ్ముకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య విభాగంలో దోమల ఫాగింగ్ యంత్రాల లెక్కలతో కూడా తేడా ఉందని సమాచారం. సిబ్బందికి అందించే సబ్బులు, నూనెలు వంటి చిన్న వస్తువులలో చేతివాటం ఎంతో? పెద్ద స్థాయిలో అధికారి అండ లేనిదే ఇది సాధ్యమ అని ప్రజల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎవరు చేసారో తెలిసినా రికవరీ చేయని వైనం. చర్యలు తీసుకోవటానికి జంకుతున్న కార్పొరేషన్ అధికారి, కారణం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నియోజకవర్గ నాయకులేనా? మరెందుకు చర్యలు తీసుకోవడం లేదు... అడ్డుకుంటున్న నాయకులు ఎవరు? అసలు పాలక వర్గం, అధికారులు ఎం చేస్తున్నట్లు?

అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన లేక ఎక్కడి సమస్యలు అక్కడే వదిలేయడంతో... పనుల్లో జాప్యం వల్ల ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ పాలక వర్గం పనుల, విధుల నిర్వహణపై దృష్టి పెట్టాలని, గతంలో ఇక్కడ పనిచేసిన సానిటేషన్ ఇన్స్పెక్టర్ బిల్లుల చెల్లింపులో లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారుల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే అది పునరావృత్తం కాకుండా ప్రస్తుతం కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ని కలసి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, బాలరాజు, వెంకట్, యసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, మల్లం వెంకటేష్, శివరాజు, నాయకులు అక్కల శ్రీను, నాగరాజు, తిరుమలేష్, సోమేశ్, మురళి, కిరణ్ నాయక్, రాధాకృష్ణ, సురేష్, బాలరెడ్డి, రమేష్, పాషా, నర్సయ్య, రామకృష్ణ, సురేందర్ రెడ్డి, అశోక్, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మనువాద పార్టీలకు...

మాలల సత్తా చూపిద్దాం

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల

షాద్‌నగర్, అక్టోబర్ 16(నిఘా న్యూస్): పట్టణ కేంద్రంలోని (ఐబి)గెస్ట్ హౌస్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల చలో నాగర్ కర్నూల్ కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపైన అణిచివేయాలని చూస్తున్నారు. మనువాద పార్టీలు మాలలకు అన్యాయం చేస్తున్నాయి. మాలల సత్తా మనువాద పార్టీలకు రుచి చూపిస్తాం నాగర్ కర్నూల్ లో జరిగే భారీ బహిరంగ సభకు షాద్ నగర్ నియోజకవర్గంలో వేలాది మంది మాల కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని మరో ఉద్యమానికి బయలుదేరాలి. నాగర్ కర్నూల్ సభకు భారీ సంఖ్యలో పాల్గొనిమాల మహానాడు నాయకులు వివిధ పార్టీల మాల నాయకులు గ్రామ, మండల నాయకులు విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు అర్జున్ కుమార్, రామచందర్ మహేందర్ మాల మహానాడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మహేష్,జగన్ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు సుంకం నర్సింలు, మాలమహానాడు టౌన్ అధ్యక్షులు శీను, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్, కొందరు మండల అధ్యక్షులు అశోక్, కేశంపేట్ మండల అధ్యక్షుడు కుమార్, షణ్ముఖ, శీను, కుమార్,నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలనా వాహనం ద్వారా... ఇంటి వద్దకే వైద్య సేవలు

జిల్లా ఉప వైద్యారోగ్య అధికారి డా. రవీందర్ యాదవ్

తాండూరు, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): క్యాన్సర్, పక్షవాతం, నరాల బలహీనత వ్యాధిగ్రస్తులు, నగర ఆసుపత్రులకు వెళ్లకుండా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పాలియేటివ్ కేర్ కేంద్రానికి సందర్శించి వైద్య సేవలు పొందాలని జిల్లా ఉపవైద్య ఆరోగ్యా అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, ఎన్సిడి జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ నిరోషా వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆదేశానుసారం తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ నిరోషా ఆధ్వర్యంలో ప్రపంచ పాలియేటివ్ కేర్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలన వాహనం ద్వారా డాక్టర్లు, నర్సులు ఇంటింటికి సందర్శించి మధుమేహ వ్యాధిగ్రస్తులకు, రక్తపోటు, క్యాన్సర్ బారిన పడ్డ వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. సంబంధిత వ్యాధిగ్రస్తులు ఈ ఆలనా వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్య నియమావళిని అనుసరించి అవగాహన కల్పించారు. పొగాకు, పొగాకుతో తయారు చేసిన ఉత్పత్తులను నిషేధించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండడమే మంచిదని హితబోధ చేశారు. అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి, ఎన్. సి. డి కోఆర్డినేటర్లు రేణు కుమార్, జయరాం, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రిజ్వానా, రోజ్ కుమారి, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధాన్యాన్ని కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

ముస్తాబాద్, అక్టోబర్ 16(నిఘా న్యూస్): రైతులు నాణ్యమైన, ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వరి కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. బుదవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ సహకార సంఘం పరిధిలోని గూడెం,అవునూరు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర, వెంకటాపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా వ్యాప్తంగా 258 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, 17 శాతం కన్న తక్కువ తేమ ఉండేలా చూసుకోవాలని తాలు, రాళ్ళు, మట్టి గుల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఏ.గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2320 కామన్ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2300 రూపాయలు ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు లో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలు పాల్పడిన వారిపై తగు కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ.శేషాద్రి,అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ ,సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, రజిత, ముస్తాబాద్ తాసిల్దార్ సురేష్, పోతుగల్ సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపూరావు, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, ప్రజా ప్రతినిధులు,రైతులు,సెంటర్ నిర్వాహకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగు గుట్టపై రాక్ గార్డెన్ ఏర్పాటుకు కృషి

వెలుగు గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు

హైదరాబాద్, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని వెలుగు గుట్ట పై రాక్ గార్డెన్ నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరుతూ వెలుగు గుట్ట దేవస్థానం కమిటీ చైర్మన్ జన్ని రఘు అధ్యక్షతన నిర్వహించిన సమావేశం తీర్మానించింది. బుధవారం దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాన్ని అభివృద్ధి చేసే దిశగా భక్తుల సూచనలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. దేవాలయం నిర్వహణలో సిబ్బంది పూజారుల ఇబ్బందుల పరిష్కరిస్తామని, దేవాలయానికి నెలవారి ఆదాయం జమా ఖర్చులపై ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వెలుగు గుట్టను మరింత అభివృద్ధి పరిచే దిశగా,గుట్టపై ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో నగరంలోనే అరుదైన రాక్ గార్డెన్ ఏర్పాటుకు గతంలో జిహెచ్ఎంసి చేసిన ప్రతిపాదనలు నిలిచిపోయాయని, వాటి బూజు దులిపి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాక్ గార్డెన్ ఏర్పాటు చేసి వెలుగు గుట్ట చరిత్ర నాలుగు దిశల వ్యాపింప చేసేందుకు ఆలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు, కమిటీ సభ్యుల సహకారాన్ని కోరారు. సమావేశంలో జి. విజయకుమార్ కే. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోయగూడలో పోలీసుల గ్రామసభ

బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తుల విన్నపం

ఏటూరునాగారం, అక్టోబర్ 16 (నిఘా న్యూస్): మండల కేంద్రంలోని కోయగూడా ఎల్లాపూర్ గ్రామపంచాయతీలో పోలీసులు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఇట్టి గ్రామ సభకు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్,ఎస్ హెచ్ ఓ. తాజోద్దీన్ హాజరై గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగ ఇందులో భాగంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామంలో కొన్ని నెలలుగా స్తంభాలపై ఉన్న విద్యుత్ వైర్లు కిందికి జారి వేలాడుతున్నాయని, వాటి వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకుగాను గ్రామంలో పొడగాటి స్తంభాలు నిర్మించి వైర్లను సరి చేయడానికి విద్యుత్ శాఖ అధికారులకు తెలియపరచి సహకరించేలా కృషి చేయాలని కోరారు. స్పందించిన సిఐ. శ్రీనివాస్, ఎస్ఐ.తాజుద్దీన్ జిల్లా బస్ డిపో మేనేజర్ తో మాట్లాడి వారం రోజుల్లోగా ఏటూరు నాగారం మీదుగా రామన్నగూడెం, రాంనగర్, కోయగుడ ఎల్లాపూర్ గ్రామాలకు బస్సు నడిపించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా విద్యుత్ తీగల సమస్య కొరకు ఏఈ,లైన్మేన్ లతో మాట్లాడి వెంటనే పనులు జరిగేలా చూస్తామని అన్నారు. గ్రామంలో ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, గొడవలకు తావు లేకుండా ఉండేలా చూసుకోవాలి గ్రామస్తులకు వివరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com